www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 105 | బుధవారం | 12, ఫిబ్రవరి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## మదర్ డైరీ ఆస్తులు అమ్మడం సరికాదు

- ఆస్థి అమ్మడమే పరిష్కారం కాదు. సంస్థను కాపాడుకోవాలి
- తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 11(వార్తా వేదిక సూర్య):** నల్లగొండ జిల్లా కేంద్రంలోని తన నివాసంలో తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రములో చేయని విధంగా తెలంగాణ రాష్ట్రములో సామాజిక , ఆర్థిక , విద్య ,ఉపాధి , రాజకీయ మరియు కుల సర్వే ( సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ) నిర్వహించడం చారిత్రాత్మక నిర్ణయం . ఏ రాష్ట్రములో నిర్వహించని విధంగా 94, 863 ఎన్యుమరేటర్స్, 9 ,628 సూపర్ వైజర్స్ , 76,000 డేటా ఎంట్రీ ఆపరేటర్లు ద్వారా కేవలం 50 రోజుల్లో



- మందకృష్ణ మాదిగతో సీఎం రేవంత్ రెడ్డి

## మాదిగలకు మంచి చేస్తాం

**హైదరాబాద్,ఫిబ్రవరి11(వార్త వేదిక సూర్య):** సీఎం రేవంత్ రెడ్డితో మందకృష్ణ మాదిగ భేటీ ముగిసింది. మంగళవారం జరిగిన ఈ భేటీలో ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమిట్ మెంట్ ను మందకృష్ణ మాదిగ అభినందించారు. ఒక కమిట్ మెంట్‌తో వర్గీకరణ ప్రక్రియను చేపట్టిన ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి ఒక సోదరుడిగా అండగా ఉంటానని మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. ఉపకులాల వర్గీకరణలో పలు సమస్యలను సీఎంకు వివరించారు. రాజకీయ ప్రయాజనాలకు అతీతంగా, మాదిగ, మాదిగ ఉపకులాలకు మేలు చేయాలనే మంచి లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఉందని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

అసెంబ్లీలో చర్చించి, కేబినెట్ సబ్ కమిటీ వేసి, న్యాయ కమిషన్ వేసి, నివేదికలను వేగంగా తీసుకుని, కేబినెట్‌లో చర్చించి, అసెంబ్లీలోనే నిర్ణయం తీసుకున్నామని, దీనివల్ల ఎలాంటి న్యాయ పరమైన చిక్కులు లేకుండా చేశామని వివరించారు. వర్గీకరణకు తీర్మానం చేయాలని ప్రతిపక్ష ఎమ్మెల్యేగా అసెంబ్లీలో కొట్లాడిన విషయాన్ని ప్రతినిధులు గుర్తు చేశారు. సమస్యలు, అభ్యంతరాలను కేబినెట్ సబ్ కమిటీతో పాటు కమిషన్ దృష్టికి తీసుకెళ్లాలని సీఎం సూచించారు.



# కాంట్రాక్టులన్నీ ఖమ్మం జిల్లా మంత్రికే!

- డిప్యూటీ సీఎం 30% కమిషన్లు తీసుకొని పనులు చేస్తున్నారని సొంత పార్టీ ఎమ్మెల్యేనే చెప్తున్నారు
- కాంగ్రెస్ నాయకుల గల్లాలు పట్టుకుని కొట్టే రోజులు దగ్గర్లోనే ఉంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామారావు.

**హైదరాబాద్,ఫిబ్రవరి11(వార్త వేదిక సూర్య):** అరచేతిలోస్వర్గం చూపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకుల గల్లాలు పట్టుకుని ప్రజలు కొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామారావు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా లేకపోయేసరికి ఎంతో నష్టపోయామన్న భావనలో తెలంగాణ ప్రజలు ఉన్నారన్నారు.

హైదరాబాద్ లోని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ ఇంట్లో ఖమ్మం జిల్లా నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి కేటీఆర్ హాజరయ్యారు. మొన్నటి ఖమ్మం వరదల సమయంలో అక్కడి ప్రజలకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ గుర్తుకొచ్చారని చెప్పారు.

బర్త్ డే ఫంక్షన్ లకు పోవడానికి హెలికాప్టర్ లను ఉపయోగిస్తున్న మంత్రులు, ఖమ్మం వరదలప్పుడు మాత్రం హెలికాప్టర్లు పంపలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, చేతకానితనానికి ఓ కుటుంబం వదరల్లో కొట్టుకుపోయిందని కేటీఆర్ ఆరోపించారు. 2014 తర్వాత ఖమ్మంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అసాధారణ అభి వృద్ధిని చేసింది.పువ్వాడ అజయ్ లాంటి ఉత్సాహవవంత మైన నాయకుడు ఓడిపోవడం బాధాకరం.

తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ అరచేతిలో స్వర్గం చూపించి అధికారంలోకి వచ్చింది. ఖమ్మం జిల్లాలోని ప్రత్యేక రాజకీయ సమీకరణాల వల్ల బిఆర్ఎస్ కు కొంత నష్టం జరిగింది. ఓడిపోయినా కూడా ప్రజలకు కష్టం వస్తే బిఆర్ఎస్ నాయకులు గులాబీ దండు ఈ సంవత్సర కాలంగా ప్రజలకు అండగా ఉంది.ఖమ్మంలో వరదలు వస్తే ప్రజలకు పువ్వాడ అజయ్ గుర్తుకొచ్చాడు.

డిప్యూటీ సీఎంతో కలిపి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారు. కానీ వరదల సమయంలో వాళ్లతో పైసా ఉపయోగం లేదు.ఒక కుటుంబం వరద నీళ్లలో చిక్కుకుంటే కనీసం హెలికాప్టర్ తెప్పించి కాపాడాలన్న సోయి మంత్రులకు లేదు. మిగతా 2లో..

## పాతబస్తీలో మెట్రో విస్తరణ ఆపాలి

- పురాతన కట్టడాలకు ప్రమాదమంటూ వ్యాజ్యం
- 17కు విచారణ వాయిదా వేసిన హైకోర్టు




**హైదరాబాద్,ఫిబ్రవరి11(వార్త వేదిక సూర్య):** మెట్రో రైలు విస్తరణపై తెలంగాణ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. పాత బస్తీలో మెట్రో విస్తరణ వల్ల పురాతన కట్టడాలు దెబ్బతినే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఏపీడబ్ల్యూఎఫ్ ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. తెలంగాణ సీఎస్, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి, మెట్రో రైలు ఎండీ, వక్ఫ్ బోర్డు సీఈవోను పిటిషనర్ ప్రతివాదులుగా చేర్చారు. పాతబస్తీలో మెట్రో నిర్మాణంపై ఏపీడబ్ల్యూఎఫ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. పలు చారిత్రక కట్టడాలను పరిగణనలోకి తీసుకోకుండా నిర్మాణాలు చేపడుతున్నారని పిటిషన్‌లో పేర్కొంది.

## ప్రతి మహిళకు 35,000 బాకీపడ్డ రేవంత్ సర్కార్

- ఎక్కడ పోయింది మీ తులం బంగారం, స్కూటీ హామీ/మహిళా దినోత్సవం లోపు హామీల అమలుపై కార్యాచరణ ప్రకటించాలి
- రేవంత్ రెడ్డి సర్కార్‌కి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరిక



**హైదరాబాద్:** కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజాక్షేత్రంలో పోరాటాలు చేస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. మహిళా దినోత్సవంలోపు హామీల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ ప్రకటించాలని చేయాలని అల్టిమేటం జారీ చేశారు. మంగళవారం నాడు తెలంగాణ జాగృతి మహిళా విభాగం కార్యకర్తలతో తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత సమావేశమయ్యారు. మహిళలకు ఇచ్చిన హామీల పై ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడం విషయంలో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... కెసిఆర్ పాలనలో మహిళలకు పెద్దపీట వేశామని, కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను చిన్నచూపు చూస్తున్నారని విమర్శించారు. మాయ మాటలు చెప్పి, అబద్ధపు హామీలు ఇచ్చి మహిళలను రేవంత్ రెడ్డి మోసం చేశారని మిగతా 2లో..




## కొన్నిరోజులు చికెన్ తినొద్దు!

- బర్డ్‌ఫ్లూపై తెలంగాణ సర్కార్ అప్రమత్తం


**హైదరాబాద్,ఫిబ్రవరి11(వార్త వేదిక సూర్య):** బర్డ్‌ఫ్లూపై తెలంగాణ సర్కార్ అప్రమత్తమైంది. వ్యాధి వ్యాప్తి నేపథ్యంలో ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. రాష్ట్ర సరిహద్దుల్లో 24 చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు చేసింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే మూడింటిని పెట్టింది. ఏపీ నుంచి తెలంగాణకు వస్తున్న కోళ్ల వాహనాలను అధికారులు వెనక్కి పంపుతున్నారు. రాష్ట్రంలో కొన్ని రోజులు చికెన్ తినవద్దని, కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలని సర్కారు ఉత్తర్వులు జారీ చేసింది.



## ఇసుక రాష్ట్రంలో అందుబాటులో ఉండేలా చూడాలి

- అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి

**హైదరాబాద్,ఫిబ్రవరి11(వార్త వేదిక సూర్య):** రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుక సరఫరా, ఇసుక అక్రమాల నిరోధంపై సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీచేసిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా ప్రభుత్వం కార్యాచరణకు దిగింది. రాష్ట్రంలో ఇసుక లబ్దిని సమీక్షించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మంగళవారం తెలంగాణ సచివాలయంలో మైనింగ్ అధికారులతో సమావేశమయ్యారు. అనంతరం మిగతా 2లో..



## పార్లమెంటులో మరో ఆరు భాషలకు అనువాదం

- లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా వెల్లడి

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి11(వార్త వేదిక సూర్య):** బోడో, డోగ్రీ, మైథిలి, మణిపురి, ఉర్దూ, సంస్కృతంతో సహా ఆరు కొత్త భాషలకు అనువాద సేవలను పొడిగిస్తున్నట్లు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మంగళవారం ప్రకటించారు. ప్రస్తుతం హిందీ, ఇంగ్లీషుతోపాటు అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడియా, పంజాబీ, తమిళం, తెలుగు వంటి ఈ పది భాషల్లో అనువాద సేవలు పార్లమెంటులో అందుబాటులో ఉన్నాయి. వీటితోపాటుగా తాజాగా మరో కొత్త ఆరు భాషలు బోడో, డోగ్రీ, మైథిలీ, మణిపురి, ఉర్దూ, సంస్కృతంలను అనువాద సేవల్లోకి చేర్చినట్లు ఆయన పేర్కొన్నారు. మానవ వనరులు అందుబాటులోకి వచ్చినందున అదనంగా 16 భాషలను ఏకకాలంలో అనువాదాలను అందించడానికి తాము ప్రయత్నిస్తున్నామని స్పీకర్ ఈ సందర్భంగా చెప్పారు. ఇంకా, 'భారత పార్లమెంట్ మిగతా 2లో..

## మెడికల్ పిజిలో స్థానిక కోటా వ్యవహారం

- హైకోర్టు తీర్పును సుప్రీంలో సవాల్ చేసిన తెలంగాణ ప్రభుత్వం
- విచారణ చేపడతామన్న ధర్మసనం.... కేసు ఎప్రిల్ 4కు వాయిదా

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి11(వార్త వేదిక సూర్య):** పీజీ మెడికల్ సీట్లలో స్థానికత కోటాపై హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ.. తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అందుకు సుప్రీం కోర్టు ధర్మాసనం అనుమతించింది. పీజీ మెడికల్ సీట్లలో స్థానిక కోటా చెల్లదంటూ ఇటీవల జస్టిస్ సుధాంశు దులియా నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం తీర్పు ఇచ్చింది. ఈ నేపథ్యంలో తమ పిటీషన్‌పై విచారణను విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలని తెలంగాణ



ప్రభుత్వం కోరింది. దాంతో విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలంటే.. ముందు తాము విచారణ చేపడతామని జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆ క్రమంలో తదుపరి విచారణ ఏప్రిల్ 4వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు మిగతా 2లో..



## ఐటిలో గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్


- ఐటి రంగంలో ఊపందుకున్న ఉద్యోగాలు
- 32వ హైసియా సమ్మిట్‌లో మంత్రి శ్రీధర్ బాబు


**హైదరాబాద్,ఫిబ్రవరి11(వార్త వేదిక సూర్య):** రాష్ట్రంలో మౌలిక సదుపాయాలకు లోటు లేదని, గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్ నగరాన్ని తీర్చుదిద్దుతామని ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఐటీ రంగంలో ఉద్యోగ నియామకాలు హైదరాబాద్‌లో ఊపందుకుంటున్నాయన్నారు. హెచ్‌ఐసీసీలో 32వ హైసియా హైదరాబాద్ స్టాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజెస్ మిగతా 2లో..

## మూడురెట్లు పెరిగిన శిలాజేతర ఇంధన వినియోగం

- సౌర ఉత్పత్తి సామర్థ్యం రెట్టింపుతో మూడోదేశంగా గుర్తింపు
- ఇంధన వార్షికోత్సవాలను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి11(వార్త వేదిక సూర్య):** శిలాజేతర ఇంధన శక్తి ఉపయోగంలో భారతదేశం వాడుక మూడురెట్లు పెరిగిందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. సౌర ఉత్పత్తి సామర్థ్యాన్ని డబుల్ చేసి మూడో అతిపెద్ద సౌరశక్తిని ఉత్పత్తి చేసే దేశంగా భారత్ నిలిచిందని మెచ్చుకున్నారు. భారత్ ఇంధన వార్షికోత్సవాలు 2025ను ప్రాన్స్ మిగతా 2లో..





## స్కూల్ డేస్‌లో నేనూ అల్లరి పిల్లనే

- ఎగ్జామ్స్ భయం వీడి ముందుకు సాగాలి
- పరీక్షాపై చర్చా కార్యక్రమంలో నటి దీపికా పదుకొణె

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి11(వార్త వేదిక సూర్య):** స్కూల్లో చదువుకునేటప్పుడు తానూ అల్లరి పిల్లనే అని అంటున్నారు బాలీవుడ్ నటి దీపికా పదుకొణె. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏటా నిర్వహించే 'పరీక్షా పే చర్చ'ను ఈసారి కాస్త వినూత్నంగా నిర్వహించారు. ఇందులోభాగంగా నటి దీపిక పాల్గొని.. మానసిక ఆరోగ్యంపై విద్యార్థులకు సలహాలిచ్చారు. ఇందుకు సంబంధించిన వీడియోను తాజాగా ఆమె తన ఇన్‌స్టా ఖాతాలో పంచుకున్నారు.'చిన్నప్పుడు స్కూల్లో నేనూ సోఫాలు, టేబుల్స్, కుర్చీలు ఎక్కి అల్లరి చేసేదాన్ని. చదువుకునే రోజుల్లో చాలా ఒత్తిడి ఉంటుంది. ఉదాహరణకు నాకు లెక్కలంటే చాలా భయం. ఇప్పటికీ అందులో నేను వీక్‌గానే ఉంటా. అయితే, ఆ భయాన్ని మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# మదర్ డైరీ ఆస్తులు అమ్మడం సరికాదు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సర్వేను నిర్వహించడం జరిగింది. ఈ సర్వేలో 97 శాతం ప్రజలు తమ వివరాలను నమోదు చేసుకున్నారు.

ఓటర్ల జాబితా ఆధారంగా సర్వే లెక్కలు సరిగ్గా లేవు అనడం కరెక్ట్ కాదు. ఓటర్ లిస్ట్ కి , సర్వే లెక్కలకు తేడా ఉంటుంది ఎందుకు అంటే ఒక్కో వ్యక్తికి రెండు చోట్లా ఓటు హక్కు కలిగి ఉన్నారు. ఓటర్ లిస్ట్ ఆధార్ కి అనుసంధానం చేస్తే కరెక్ట్ గా లెక్కలు వచ్చేయి. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం సర్వే లెక్కలు తప్పుల తడఖా అని విమర్శలు చేయడం సబబు కాదు. ప్రభుత్వం చేసిన కృషిని ఏ పార్టీ వారైనా అభినందించాలి . రాజకీయాల్లో నైతిక విలువలు పాటించాలి . అధికారంలో ఉన్నప్పుడు ఒకలా , ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరోలా మాట్లాడటం మంచిది కాదు. 3 లక్షల కుటుంబాలు సర్వే అధికారులకు వివరాలు ఇవ్వలేదు .వారు కూడా ఇప్పుడు వివరాలు ఇవ్వవచ్చు. సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించిన ఉన్నతాధికారులను , అధికారులను అభినందిస్తున్నాను. గత పది సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డ్స్ కోసం లబ్ధిదారులు ఎదురు చూస్తూనే ఉన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రస్తుత ప్రభుత్వం రేషన్ కార్డ్స్ ని ఇస్తుంది.

అలాగే ,బిపిఎల్,ఏపీఎల్ కార్డ్స్ ఇవ్వాలని నేను ముఖ్యమంత్రి కి లేఖ రాశాను. దీనికి సీఎం సానుకూలంగా స్పందించారు. బిపిఎల్,ఏపీఎల్ కార్డ్స్ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. నిన్నటి వరకు రెండు ఎకరాల వరకు రైతు భరోసాను సర్కారు అందించింది. ఎకరాకు 6 వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేసింది. అలాగే సేద్యం చేసే భూములన్నీకి కూడా రైతు భరోసా పథకాన్ని అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను . పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో సుప్రీం కోర్ట్ ప్రకటనపై నేను మాట్లాడను. రాజకీయాలకు నాకు సంభందం లేదు.కుల , మతాల మధ్య చిచ్చుపెట్టే విధంగా ఎవరు మాట్లాడిన అది తప్పే . బిసిలు, అగ్రకులాల మధ్య విద్వేషాలు పెంచే విధంగా మాట్లాడం అస్సలు కరెక్ట్ కాదు.మదర్ డైరీ ఆస్తులు అమ్మడం సరికాదు. ఆస్థి అమ్మడమే పరిష్కారం కాదు.సంస్థను కాపాడుకోవాలి అన్నారు.

# ప్రతి మహిళకు 35,000 బాకీపడ్డ రేవంత్ సర్కార్

(మొదటి పేజీ తరువాయి)

విరుచుకుపడ్డారు. "ప్రతి మహిళకు నెలకు 2500 చొప్పున డబ్బులు అందిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే 14 నెలలు గెలిచినా కూడా అమలు చేయకపోవడం దారుణం. 14 నెలల డబ్బు ? 35,000 కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు బాకీ పడింది. మహిళా దినోత్సవం లోపు ఈ హామీని నెరవేర్చాలి" అని డిమాండ్ చేశారు.

కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామన్న హామీ, ఆడపిల్లలందరికీ ఉచితంగా స్కూటీలు అందిస్తా మన్న హామీలు ఏమయ్యాయని నిలదీశారు. మహిళలకు ఉచిత బస్సు పెట్టి మిగతా పథకాలను తుస్సుమని పించారని ఎద్దేవా చేశారు. తాము మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణాన్ని స్వాగతిస్తున్నామని, కానీ ప్రభుత్వం మరిన్ని బస్సులు పెంచి ప్రజా రవాణాను సులభతరం చేయాలని సూచించారు.

కేవలం మహిళలనే కాకుండా అన్ని వర్గాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్రోహం చేశారని ధ్వజమెత్తారు. మహిళల పేరిట ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పి ఇంత వరకు ఆ ప్రక్రియనే మొదలుపెట్టలేదని ఎత్తిచూపారు. సంక్రాంతికి సన్నబియ్యం ఇస్తామని ఇప్పటికీ ఇవ్వకుండా మోసం చేస్తున్నారని మండిపడ్డారు. పెన్షన్లను తక్షణమే నాలుగు వేలకు పెంచాలని డిమాండ్ చేశారు.

# పాతబస్తీలో మెట్రో విస్తరణ ఆపాలి

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ హెరిటేజ్ యాక్ట్-2017 ప్రకారం చారిత్రక కట్టడాలను పరిరక్షించాల్సి ఉందని.. పాతబస్తీలో మెట్రోమార్గం సమీపాన చార్మినార్, ఫలక్‌నుమా ప్యాలెస్, పురాణాహవేలీ, మొఘల్‌పుర సమాధుల వంటి చారిత్రక కట్టడాలు ఉన్నాయని వివరించింది. మెట్రోరైలు నిర్మాణం వల్ల ఆ కట్టడాలు దెబ్బతినే ప్రమాదం ఉందని పేర్కొంది. మెట్రో డిజైన్‌ను హైకోర్టు లేదా నిపుణుల బృందం ఆమోదించిన తర్వాత ముందుకు వెళ్లాలని కోరింది. అప్పటి వరకు మెట్రో నిర్మాణ పనులు నిలిపివేయాలని హైకోర్టుకు ఏపీడబ్ల్యూఎఫ్ విజ్ఞప్తి చేసింది. దీనిపై తదుపరి విచారణను హైకోర్టు 17వ తేదీకి వాయిదా వేసింది.

# మూడురెట్లు పెరిగిన శిలాజేతర ఇంధన వినియోగం

(మొదటి పేజీ తరువాయి)

పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇండియా తన వృద్ధిని సాధించడంతో పాటు ప్రపంచ వృద్ధి రేటును నడిపిస్తోందని ప్రశంసించారు. ఇంధన రంగంలో భారత్ ప్రధాన పాత్ర పోషిస్తుందని ప్రశంసించారు. 21వ శతాబ్దం భారత్‌దేనని ప్రపంచంలోని నిపుణులు చెబుతున్నారని, వనరులు, మేధో సంపత్తి, ఆర్థిక బలం, రాజకీయ స్థిరత్వం, ప్రపంచ సుస్థిరతపై భారత్‌కు నిబద్ధత ఉందని మోడీ స్పష్టం చేశారు. 2030 సంవత్సరం నాటికి జీరో కర్బన ఉద్గార లక్ష్యాన్ని పెట్టుకున్నామని, ప్రతి సంవత్సరం ఐదు మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామన్నారు. పారిస్ జి20 ఒప్పంద లక్ష్యాలను చేరుకున్న తొలి దేశం భారతేనని, రానున్న రెండు దశాబ్దాలు భారత దేశానికి అత్యంత కీలకమని ఆయన తెలియజేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ కమిటీ సమావేశానికి ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్, పిఎం మోడీ అధ్యక్షత వహిస్తున్నారు. ఫ్రాన్స్ పర్యటన అనంతరం మోడీ అమెరికాలో పర్యటించనున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మోడీ సమావేశం కానున్నారు.

# ఐటిలో గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

అసోసియేషన్ సమ్మిట్‌లో పాల్గొన్న ఆయన కంపెనీలకు బెస్ట్ స్కిల్స్ అందిస్తున్నామని చెప్పారు. ఐటీలో మరిన్ని ఉద్యోగాలు సృష్టిస్తామని వెల్లడించారు. ఏఐ, మిషన్ లెర్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా అనలెటిక్స్, సైబర్ సెక్యూరిటీ ప్రపంచాన్ని ఏలబోతున్నా యని, వీటిని ఇప్పటికే అందిపుచ్చుకుంటున్నామని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో సాంకేతికత వినియోగంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నట్టు తెలిపారు. హైదరాబాద్ నగరం అంతర్జాతీయ పారిశ్రామిక, ఐటీ హబ్‌గా ఉందని చెప్పారు. ప్రతి ఒక్కరికీ సాంకేతికత చేరాలని తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. సైన్యం, అంతరిక్షంలో సాంకేతికత వినియోగం పెరగడంతో మంచి ఫలితాలు వస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ఆర్థిక, ఐటీ, ఏఐ రంగాల్లో రాణిస్తున్నామన్న శ్రీధర్ బాబు, దేశ ఐటీ ఎగుమతుల్లో తెలంగాణ వాటా గణనీయంగా పెరుగుతోందని చెప్పారు. రానున్న రోజుల్లో ఈ వాటా మరింత పెరగవచ్చని అంచనా వేస్తున్నట్లు తెలిపారు.

# పార్లమెంటులో మరో ఆరు భాషలకు అనువాదం

(మొదటి పేజీ తరువాయి)

వ్యవస్థ అనేది ప్రజాస్వామ్యం ఆధారంగా ఉంటుంది. అందువల్ల చాలా భాషలలో అనువాదాలను అందించే అవకాశం ఉంది. భారతదేశంలో 22 భాషల్లో ఈ ప్రయత్నం చేస్తున్నామని నేను ప్రపంచస్థాయి వేదికలపై మాట్లాడినప్పుడు అందరూ నన్ను ప్రశంసించారు. అధికారికంగా గుర్తింపు పొందిన 22 భాషల ఉనికిని కాపాడడమే లక్ష్యంగా పెట్టుకున్నామని' స్పీకర్ చెప్పారు. అయితే స్పీకర్ ప్రకటనపై డిఎంకె ఎంపి దయానిధి మారన్ అభ్యంతరం వ్యక్తం చేశారు. '2011 సర్వే ప్రకారం దేశవ్యాప్తంగా కేవలం 73 వేల మందే సంస్కృతం మాట్లాడుతున్నారు. మీ ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతాల వల్ల పన్ను చెల్లింపుదారుల సొమ్మును ఎందుకు వృథా చేస్తారు?' అని మారన్ వాదించారు. మారన్ వ్యాఖ్యలపై లోక్‌సభ స్పీకర్ స్పందించారు. మీరు ఏ దేశంలో నివశిస్తున్నారు అని దయానిధి మారన్‌ను తిరిగి స్పీకర్ ప్రశ్నించారు. ఇది భారతదేశం. ఈ దేశం మూల భాష సంస్కృతం. అందుకే మేము సంస్కృతం మాత్రమే కాకుండా 22 భాషలను ప్రస్తావించాము. ఇన్ని భాషలతో కాకుండా.. మీకు కేవలం సంస్కృతంతోనే ఎందుకు సమస్య వచ్చింది? అని స్పీకర్ మారన్‌ని ప్రశ్నించారు.









# చిన్నారులతో కలిసి డిన్నర్ చేసిన మంత్రి సీతక్క

## వన్ ఈవెనింగ్ ఆఫ్ టుగెదర్ అండ్ జాయ్ కాన్సెప్ట్‌తో ASF BBQ చిన్నారులకు ఆతిథ్యం

హైదరాబాద్,ఫిబ్రవరి11,(వార్త వేదిక సూర్య): సంపాదించిన సంపాదనలో కొంత సమాజ శ్రేయస్సుకోసం వినియోగించాలని రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. చిన్నప్పుడే పిల్లల్లో సేవ భావం పెంపొందించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిలో ఉందన్నారు. చిన్ననాటి ఉంటే పిల్లల్లో పెద్దలపట్ల సమాజం పట్ల ఎలా నడుచుకోవాలి నేర్పించాలని హితవు పలికారు. హైదరాబాదు జూబ్లీహిల్స్‌లోని %ASF BBQ &% గ్రిల్ రెస్టారెంట్ లో ఏర్పాటుచేసిన విందు కార్యక్రమంలో ఆమె



పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులతో కలిసి ఆమె కాసేపు సరదాగా గడిపారు. వారి యోగక్షేమాల గురించి అడిగి తెలుసు కున్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విందు కార్యక్రమంలో చిన్నారులతో పాటు మంత్రి పాలుపంచుకొని వారిలో ఆనందాన్ని నింపారు. సామాజిక బాధ్యతగా చిన్నారులకు మంచి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు సంస్థ నిర్వాహకులు కాడ అఖిల్ & ఆరిఫ్ అలీ అన్నారు. చిన్నారుల్లో ఆనందం నింపడమే వన్ ఈవెనింగ్ ఆఫ్ టుగెదర్ అండ్ జాయ్ కార్యక్రమం పేర్కొన్నారు. ఎన్జీవో చెందిన 70 మంది చిన్నారులకు ఆహార అందించడం ఆనందంగా ఉందన్నారు.

# కాంట్రాక్టులన్నీ ఖమ్మం జిల్లా మంత్రికే!

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యేల బర్త్డేలకు ఇంకా వేరే పనికిమాలిన పనులకు మంత్రులు హైదరాబాద్ నుంచి కూతవేటు దూరానికి కూడా హెలికాప్టర్లలో పోతున్నారు.

ప్రజలు తిడుతున్న తిట్లను వింటే పౌరుషమున్న ఎవడైనా బకెట్ నీళ్లలో దూకి చచ్చేవాడు. కానీ కానీ రేవంత్ రెడ్డికి రేశం లేదు కాబట్టి అన్ని దులుపుకొని తిరుగుతున్నాడు.మా స్కూటీ ఏమైందని కాలేజీ పిల్లలు కూడా పోస్ట్ కార్డు ఉద్యమం మొదలుపెట్టారు.కెసిఆర్ ముఖ్యమంత్రిగా లేకపోయేసరికి ఎంతో నష్టపోయామన్న భావనలో తెలంగాణలోని ప్రతి ఒక్కరూ ఉన్నారు.

ముఖ్యమంత్రి నియోజకవర్గంలోని పనులతో పాటు తెలంగాణలోని ప్రతి పని కాంట్రాక్టు కూడా ఇవ్వాళ ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రికే దక్కుతుంది.కాంట్రాక్టు మంత్రి, ఆయన కమిషన్ల కోసమే ముఖ్యమంత్రి పని చేస్తున్నారని నిన్న కొడంగల్ లో చెప్పా.. డిప్యూటీ సీఎం 30% కమిషన్లు తీసుకొని పనులు చేస్తున్నారని సొంత పార్టీ ఎమ్మెల్యేనే చెప్తున్నారు.

వ్యవసాయ మంత్రి రుణమాఫీ కాలేదని చెప్తే సీఎం మాత్రం మొత్తం రుణమాఫీ అయిందంటారు. ఇలా మంత్రులకి ముఖ్య మంత్రికి శృతి లేదు. ఫలితంగా తెలంగాణ అధోగతి పాలయింది.బీసీ సోదరులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. కెసిఆర్ చేపించిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీ జనాభా 51.5% ఉంటే రేవంత్ చేసిన కులగరణ సర్వేలో ఐదున్నర శాతం తగ్గించి 46% కి బీసీ జనాభాను చూపిస్తుంది.

కాంగ్రెస్ పార్టీ హనీమూన్ టైం అయిపోయింది. మహబూబ్నగర్ జిల్లాలో కళ్యాణ లక్ష్మి చెక్కులు ఇస్తున్న ఓ మంత్రిని తులం బంగారం లేదని మహిళలు ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకుల గల్లాలు పట్టి ప్రజలు కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయి.పోలీసులను అడ్డం పెట్టుకొని ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులు స్థానిక సంస్థల్లో ఏకగ్రీవా నికి కుట్రలు చేస్తున్నారు. ఈ కుతంత్రాలను గులాబీ దండు అడ్డుకుంటుంది. త్వరలోనే ఖమ్మం వస్తాను.

# ఇసుక రాష్ట్రంలో అందుబాటులో ఉండేలా చూడాలి

(మొదటి పేజీ తరువాయి)

భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, మంచిర్యాల, కరీంనగర్ జిల్లాల కలెక్టర్లతో సి.ఎస్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న ఇళ్లకు సరిపడ ఇసుక అందుబాటులో ఉండేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆమె కలెక్టర్లను ఆదేశించారు. రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులతో బృందాలను ఏర్పాటు చేసి ఇసుక రీచ్‌లు, స్టాక్‌యార్డులను భౌతికంగా తనిఖీ చేయాలని కలెక్టర్లకు ఆమె సూచించారు. తనిఖీలు నిర్వహించే బృందాలలో ఖీఆక్ష, ఆఈూఖ స్థాయి అధికారి ఉండాలన్నారు. అధికారులు స్టాక్‌యార్డులు, ఇసుక రీచ్‌ల ప్రవేశ, నిష్క్రమణ పాయింట్‌లతో పాటు అక్కడ అందుబాటులో ఉన్న సౌకర్యాలను కూడా తనిఖీ చేయాలన్నారు. ఈూష్ట్రంలోని ప్రధాన ఇసుక మార్కెట్లకు వెళ్లే రహదారులను గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. పోలీసు, రవాణా శాఖ అధికారులతో రోడ్డు పెట్రోలింగ్ లు నిర్వహించాలని, తనిఖీల కోసం సంబంధిత శాఖలతో జాయింట్ టీమ్‌ను ఏర్పాటు చేయాలని సీఎస్ సూచించారు. రీచ్‌లు, స్టాక్‌యార్డుల నుండి అనధికారికంగా ఇసుకను తరలించకుండా 24 గంటలు నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఇసుక అక్రమ రవాణాకు ఏమాత్రం అవకాశం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. డిజిపి జితేందర్, ఇంటెలిజెన్స్ డిజి బి.శివధర్ రెడ్డి, ఎడిజిపి మహేష్ భగవత్, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్, హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్, డిఎంజి శశాంక, టిజిఎండిసి ఎండి సుశీల్ కుమార్ ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# మెడికల్ పిజిలో స్థానిక కోటా వ్యవహారం

(మొదటి పేజీ తరువాయి)

సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఆర్టికల్ 371(డి) అనుసరించి.. ఆంధ్రప్రదేశ్‌లో ఎంబీబీఎస్ చేసిన విద్యార్థులకూ పీజీలో స్థానికత కోటాలో సీట్లు కేటాయించాలంటూ దాదాపు 100 మంది జూనియర్ వైద్యులు హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఈ చట్టం ప్రకారం తెలుగు రాష్ట్రల్లో పీజీ మెడికల్ సీట్లలో స్థానిక కోటా వర్తిస్తుందని తెలంగాణ హైకోర్టు పేర్కొంది. ఇక విభజన అనంతరం ఆర్టికల్ 371(డి) పదేళ్ల పాటు మాత్రమేవర్తింపజేయాలన్ననిబంధన ఉందన్న తెలంగాణ వాదనను తెలంగాణ హైకోర్టు ఈ సందర్భంగా పరిగణలోకి తీసుకోలేదు. అదీకాక 9 వ తరగతి నుంచి 12 వ తరగతి వరకు తెలంగాణలో చదివిన విద్యార్థులకు మాత్రమే స్థానికత కోటా వర్తిస్తుందని ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. తెలంగాణ రీజియన్‌లో మాత్రమే చదివిన వారికి ఈ స్థానికత వర్తిస్తుందని తెలంగాణ ప్రభుత్వం సైతం వాదించింది. ఇక ఆర్టికల్ 371(డి) ప్రకారం రాయలసీమ, ఆంధ్ర ప్రాంతంలో సైతం ఎంబిబిఎస్ చదివిన వారు కూడా తెలంగాణలో పీజీ మెడికల్ సీట్లలో స్థానిక కోటా కింద అర్హులేనంటూ తెలంగాణ హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఆర్టికల్ 371(డి) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి వర్తిస్తున్నందు వల్ల అందులో సవరణలు చేసేంత వరకూ ఏపీ, రాయలసీమలో ఎంబీబీఎస్ చదివిన విద్యార్థులూ తెలంగాణలో స్థానిక కోటాకు అర్హులేనని స్థానిక హైకోర్టు స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పు నేపథ్యంలో తెలంగాణలో పీజీ మెడికల్ సీట్లలో సుమారు 200 మంది విద్యార్థులకు అడ్మిషన్లు లభించనున్నాయి. దీంతో హైకోర్టు తీర్పుపై తెలంగాణ ప్రభుత్వం.. సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఇక పీజీ మెడికల్ సీట్లలో స్థానిక కోటా చెల్లదంటూ జస్టిస్ సుధాంశు దులియా నేతృత్వం లోని త్రిసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పునూ తెలంగాణకు వర్తింప జేయకూడదని రేవంత్ రెడ్డి సర్కార్‌ను కోరింది. పీజీ మెడికల్ సీట్లలో స్థానికత చెల్లదంటూ త్రిసభ్య ధర్మాసనం తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ప్రస్తుతం తాము దాఖలు చేసిన పిటీషన్‌ను సైతం విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. అయితే విస్తృత ధర్మాసనానికి బదిలీ చేసే ముందు తాము విచారణ చేపడతామంటూ ఏప్రిల్ 4వ తేదీకి తదుపరి విచారణను జస్టిస్ బిఆర్ గవాయ్ ధర్మాసనం వాయిదా వేసింది.

# స్కూల్ డేస్‌లో నేనూ అల్లరి పిల్లనే

(మొదటి పేజీ తరువాయి)

అధిగమించాలి. ప్రధాని మోదీ రాసిన 'ఎగ్జామ్ వారియర్స్' పుస్తకంలో వివరించినట్లుగా.. సమస్యను లోలోపల అణచిపెట్టుకోకుండా.. బయటకు చెప్పాలి. మీ తల్లిదండ్రులు, స్నేహితులు, కుటుంబసభ్యులు, టీచర్లతో పంచుకోవాలి. జర్నల్ లేదా డైరీ రాయడం అలవాటు చేసుకోవాలి. మిమ్మల్ని మీరు వ్యక్తపర్చుకోవడం కోసం అది గొప్ప మార్గం' అని దీపిక వివరించారు. తాను కూడా ఒక దశలో కుంగుబాటు సమస్యను ఎదుర్కొన్నట్లు నటి ఈసందర్భంగా తెలిపారు.

దీపిక ఎపిసోడ్‌కు సంబంధించి తాజాగా ట్రైలర్ మాత్రమే పంచుకున్నారు. పూర్తి వీడియోను ఫిబ్రవరి 12న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు. ఈసందర్భంగా ప్రధాని మోదీకి దీపిక కృతజ్ఞతలు తెలియజేశారు. మానసిక ఆరోగ్యంపై అవగాహన చాలా ముఖ్యమని అభిప్రాయపడ్డారు.

కాగా.. 'పరీక్షా పే చర్చ'లో భాగంగా సోమవారం దిల్లీలోని సుందరవనంలో ప్రధాని మోదీ విద్యార్థులతో ముచ్చటించారు. పరీక్షలే జీవితంలో సర్వస్వంగా చూడకూడదని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఇతరులతో పోల్చడం మానుకోవాలని, బయటివారికి చూపించడానికి మోడల్స్‌గా వారిని ఉపయోగించుకోకూడదని సూచించారు. ఇక ఈ ఏడాది 'పరీక్షా పే చర్చ'లో దీపికా పదుకొణెతో పాటు బాక్సర్ మేరీ కోమ్, ఆధ్యాత్మిక గురువు సద్గురు జగ్గీ వాసుదేవ్, యూట్యూబర్-టెక్నికల్ గురు రాధికాగుప్తా వంటి వివిధ రంగాల ప్రముఖులు కూడా పాల్గొని విద్యార్థులతో తమ అనుభవాలను, పరిజ్ఞానాన్ని పంచుకున్నారు. అందుకు సంబంధించిన పాడ్‌కాస్ట్ ఎపిసోడ్స్‌ను త్వరలోనే విడుదల చేయనున్నారు.

# రక్షణరంగంలో ఎగుమతులు

## ఆత్మనిర్భర భారత్‌తో సవాళ్లను అధిగమిస్తున్న రక్షణశాఖ

బెంగళూరు,ఫిబ్రవరి11(వార్త వేదిక సూర్య): కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చిన ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా రక్షణరంగ ఉత్పత్తుల్లో భారత్ దూసుకుపోతోంది. మన దేశంలో కొత్త పరికరాల తయారీయే కాకుండా ప్రపంచం కోసం తయారుచేయాలనే పిలుపును అందిపుచ్చుకున్న రక్షణరంగం- అత్యాధునిక సామర్థ్యాలతో భావి సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉంది. కర్ణాటకలో యలహంకలోని వైమానిక కేంద్రంలో జరుగుతోన్న 15వ ఏరో ఇండియా ప్రదర్శన వీటన్నింటికీ వేదికగా నిలిచింది. 2047 వైపు పురోగమిస్తోన్న భారత్.. వైమానిక రంగంలో స్వావలంబన, సాంకేతికంగా అధునాతన శక్తిగా ఆవిర్భవించేం దుకు కట్టుబడి ఉంది.



ఇంటిలిజెన్స్, నిఘా, లాజిస్టిక్స్‌లో మన సామర్థ్యాలను మెరుగుపరుచుకోవడంతో మిలిటరీ ఆపరేషన్‌లలో కీలకపాత్ర పోషించడానికి వీలు కలగనుంది. అలాగే తర్వాత తరం యుద్ధ హెలికాప్టర్లు, ఏఐ ఆధారిత డ్రోన్లను అభివృద్ధి చేయడం వల్ల మన సామర్థ్యం మరింత మెరుగుపడనుంది. ఆర్మీ ఏవియేషన్ కార్ప్స్ నారీశక్తికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. పలు కీలక పోస్టుల్లోకి మహిళా అధికారులను తీసుకుంటోంది. దీంతో స్త్రీ, పురుషులు అనే తేడా లేకుండా మిలిటరీ ఆపరేషన్లలో నారీమణులు కీలకంగా వ్యవహరించేందుకు దోహదం చేయనుంది. ఆ దిశగా 2022లో మిలిటరీ పైలట్లుగా చేరిన వారిలో మేజర్ అభిలాషా బారక్.. ప్రతిష్ఠాత్మక సిల్వర్ చీతా ట్రోఫీని దక్కించుకున్నారు. కంబాట్ ఆర్మీ ఏవియేషన్ ట్రైనింగ్ స్కూల్‌లో శిక్షణలో భాగంగా అద్భుతమైన ప్రతిభ చూపినవారికి దీనిని అందిస్తారు. ప్రస్తుతం ఆర్మీ ఏవియేషన్ కార్ప్స్‌లో 13 మంది మహిళలు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ విభాగంలో విధులు నిర్వర్తిస్తున్నారు. రిమోట్లీ పైలటెడ్ ఎయిర్‌క్రాఫ్ట్ సిస్టమ్స్ ఆపరేషన్లలో 8 మంది, వివిధ ఆర్మీ ఏవియేషన్ స్క్వాడ్రన్‌లలో 9 మంది విధులు నిర్వర్తిస్తున్నారు. అలాగే యుద్ధరంగంలోనూ వారిని మోహరిస్తున్నారు. వారి సామర్థ్యాన్ని గుర్తించిన భారత సైన్యం.. మహిళా అధికారులకు సాధికారత కల్పించడానికి కట్టుబడి ఉంది.


## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చిన తరువాతే

# స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

- ఈరోజు ప్రామిస్ డే సందర్భంగా రేవంత్ రెడ్డి ఇచ్చిన ప్రామిస్ నిలబెట్టుకోవాలని రేవంత్ రెడ్డికి కోరుతున్నాం
- కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని ఇతర రాష్ట్రాల ఎన్నికల్లో ఓడగొట్టారు.
- చబ్బీస్ జనవరికి రైతు భరోసా, ఇందిరమ్మ భరోసా ఇస్తామన్నారు ఇప్పటివరకు పది పైసల మంది కూడా అందలేదు

సిద్ధిపేట,(వార్త వేదిక సూర్య): కొనాయిపల్లి గ్రామంలో భక్తిశ్రద్ధలతో శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు గారు ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. కెసిఆర్ ఏ ముఖ్య కార్యక్రమాన్ని అయినా ఈ దేవా లయం నుండి ప్రారంభిస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి 15 నెలలుగా దేవాలయాలకు నిధులు విడుదల చేయడం లేదు. దేవుళ్ళ మీద ఒట్టు పెట్టి పంద్రా గస్టు కల్లా రైతు రుణమాఫీ చేస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి మాట ఇచ్చి మోసం చేశారు.మాట తప్పడం తప్ప మాట నిలబెట్టుకోవడం రేవంత్ రెడ్డికి చేతకాదు.

చబ్బీస్ జనవరికి రైతు భరోసా అందరు రైతులకు



ఇస్తామన్నారు ఇప్పటివరకు పూర్తి చేయలేదు.చబ్బీస్ జనవరి కి ఇందిరమ్మ భరోసా ఇస్తామన్నారు ఇప్పటివరకు వేయలేదు. పది పైసల మంది కూడా అందలేదు. మహా రాష్ట్ర, హర్యానా, ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడగొట్టారు.కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని ఇతర రాష్ట్రాల ఎన్నికల్లో ఓడగొట్టారు. ఈరోజు ఫిబ్రవరి 11 ప్రామిసస్ డే. ఈ ప్రామిస్ డే సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నాం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చిన తరువాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి.బీసీలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాకే ఎన్నికలకు వెళ్ళాలి.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతిని జయప్రదం చేయండి

**తొర్రూర్, ఫిబ్రవరి 11 (వార్త వేదిక సూర్య):** తొర్రూరు పట్టణ కేంద్రంలో ఫిబ్రవరి 15వ తేదీన జరగబోయేటువంటి బంజారాల ఆరాధ్య దైవం, బాల బ్రహ్మచారి సద్గురు శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకల సందర్భంగా నిర్వహించేటువంటి శోభాయాత్రను జయప్రదం చేయాలని కోరుతూ టీక్యా తండాలో ఏర్పాటు చేసిన సమావేశంలో సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సురేష్ బాబు జిల్లాలో ఉన్నటువంటి యావత్ బంజారాలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ ఆలోచన విధానం, వారి మార్గదర్శకత్వం గిరిజన బంజారాలకు ఎంతో స్ఫూర్తిదాయకమని వారు అన్నారు.

వారు బోధించిన సిద్ధాంతం బంజారాలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు.గిరిజనుల సమస్యలు పరిష్కరించి రాష్ట్రంలో లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలన్నారు. తొర్రూరు మండల కేంద్రంలో బంజారా భవన్ నిర్మాణానికి తక్షణమే ఒక ఎకరం స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు.

సేవలాల్ జయంతిని పురస్కరించుకొని ఉద్యోగస్తులకు పూర్తి స్థాయి సెలవు కేటాయిస్తూ క్యాలెండర్ ఇయర్ లో చేర్చాలన్నారు. అదే విధంగా అనేక సమస్యల్లో ఉన్న బంజారాలకు ప్రభుత్వాలు సమస్యల పరిష్కారంలో విఫలమయ్యాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో



పవన్, నవీన్, అఖిల్ ,భోజన, యాకీ, కిమే, తార, తదితరులు పాల్గొన్నారు.


# టీజేఎంసీలో మంచినీటి సమస్యలను పరిష్కరించాలి

## - అధికారులను కోరిన ఆల్ కాలనీస్ ఫెడరేషన్ సభ్యులు

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మంచినీటి ప్రజలను తీవ్రంగా వేధిస్తుందని, సమస్యను పరిష్కరించాలని కార్పొరేషన్ ఆల్ కాలనీస్ ఫెడరేషన్ సభ్యులు కోరారు. ఈ మేరకు ఫెడరేషన్ సభ్యులు ఆయా కాలనీల ప్రతినిధులతో కలసి జలమండలి మేనేజర్ శ్రీనివాస్‌ను కలిసి సమస్యలను వివరించారు.

ఈ సందర్భంగా వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మంచినీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్పోరేషన్ పరిధిలోని గంధంగూడ పరిధిలో గల పలు కాలనీలవాసులు మంచినీటి సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. డంపింగ్ యార్డ్ పక్కనే ఉన్న ఇండస్ వ్యాలీ, సాయి బాలాజీ నగర్, తిరుమల హిల్స్ కాలనీ, యాదయ్య నగర్ కాలనీ, కేకే నగర్ 1 లోని కొన్ని ప్రాంతాలు, గత పది సంవత్సరాలుగా మంచి నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు.

డంపింగ్ యార్డ్ వల్ల భూగర్భ జలాలు కలుషితం అవడం చేత కాలనీ వాసులందరూ కులాయి నీటి మీదనే ఆధారపడుతున్నారన్నారు. పెరిగిన నీటి వినియోగం వల్ల సకాలంలో ఈ



కాలనీవాసులకు నీరు అందడం లేదన్నారు. మంచినీరు కనీసం వారం రోజులకు ఒకసారి కూడా ఇవ్వడం లేదని కాలనీవాసులు మేనేజర్ వద్ద వాపోయారు.

మేనేజర్ 20 వ తేదీ వరకు ఈ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. దీంతో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఒకవేళ తమ సమస్య పరిష్కారం కాకపోతే ఈ నెల 22 వ తేదీన పెద్ద ఎత్తున ఆల్ కాలనీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బండ్లగూడ చౌరస్తాలో ధర్నా చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఆల్ కాలనీ ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్ పిసరి వినయ్ రెడ్డి, తిరుమల హిల్స్ కాలనీ ప్రెసిడెంట్ హరీష్ గౌడ్, యాదయ్య నగర్ ప్రెసిడెంట్ నరసింహ, సాయి బాలాజీ నగర్ ప్రెసిడెంట్ స్వరూప్ రెడ్డి, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

## చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు సిఎస్ రంగరాజన్ పై దాడి దురదృష్టకరం

## మండల విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు రాంపల్లి సంతోష్ కుమార్ చారి సంఘ సభ్యులు

**మొయినాబాద్ ఫిబ్రవరి 11 (వార్తా వేదిక సూర్య):** తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధిగాంచిన మండల పరిధిలోని చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు సిఎస్ రంగరాజన్ దాడి ఘటన తీవ్ర కల కలం రేపింది. ఏపీలోని తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలంలోని కొప్పవరానికి చెందిన వీరరాఘవరెడ్డి తాను స్థాపించిన రామరాజ్యం సంస్థలో సభ్యులను చేర్పించాలని, తమకు ఆర్థిక సాయం చేయాలని రంగరాజన్ ను డిమాండ్ చేయగా,దానికి ఆయన నిరాకరించారు

ఇటీవల చిలుకూరు బాలాజీ అర్చకుడు రంగరాజన్‌పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మొయినాబాద్ మండల విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘ సంఘ సభ్యులు స్థానిక సీఐని డిమాండ్ చేశారు మంగళవారం నాడు సంఘ మండల అధ్యక్షుడు రాంపల్లి సంతోష్ చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహాచారి, ఉపాధ్యక్షుడు రాజ్ గోపాల్ చారి, సంఘ సభ్యుల బృందంతో కలిసి పరామర్శించారు మంగళవారం నాడు వారు ఆలయ అర్చకుడు రంగరాజన్ స్వామిని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ధర్మం కోసం పోరాడే వ్యక్తిని దాడి చేయడం ఘోరమన్నారు ధర్మానికి పనిచేసిన వ్యక్తి కి ఆ ధర్మమే ఆయనను కాపాడిందని వారు గుర్తు చేశారు బ్లాక్ మెయిలింగ్ చేసే వ్యక్తులను ఎంతటి వారినైనా ఉపేక్షించవద్దని వారు సిఐటి సూచించారు కొందరిని అరెస్ట్ చేసి మరి కొందరి నీ కూడా అరెస్ట్ చేసి కటకటాల తోరయాలని వారు డిమాండ్ చేశారు.

పరామర్శించిన వారిలోమాజీ అధ్యక్షుడు కృష్ణమాచారి కార్యదర్శి సుదర్శన్ చారి రమేష్ చారి శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి నివారణలో ప్రజలు భాగస్వాములు కావాలి

## శివరాంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డిపిఎంఓ లింగ నాయక్, పబ్లిక్ హెల్త్ మేనేజర్ గౌరీ

**గండిపేట్, (వార్త వేదిక సూర్య) :** కుష్టువ్యాధి నిర్ధారణ, నిర్మూలనకు ప్రజలు అందరూ సహకరించాలని శివరాంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డిపిఎంఓ లింగ నాయక్, పబ్లిక్ హెల్త్ మేనేజర్ గౌరీ తెలిపారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో మార్కండేయ నగర్ ప్లాస్టిక్ కంపెనీలో కార్మికులకు, స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్పర్శ లేని మచ్చలు కుష్టువ్యాధి కావచ్చు అనే అంశంపై కాలనీ ప్రజలకు మంగళవారం అవగాహన కల్పించారు. అదే విధంగా వారిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మైక్రో బ్యాక్టీరియాలెప్రె అనే క్రిమి వల్ల వచ్చే కుష్టువ్యాధి ఇతర అంటు వ్యాధుల్లాంటిదని, కుష్టువ్యాధి నిర్ధారణ అయ్యాక, చికిత్స సక్రమంగా తీసుకుంటే ఏ దశలో ఉన్నా పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. బహుళ ఔషధ చికిత్సతో పూర్తిగా





నివారణ పొంది, సామాజిక జీవనం గడపవచ్చని తెలిపారు. ఈ చికిత్స అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా లభిస్తాయని చెప్పారు. శరీరంపై పాలిపోయిన, ఎరుపు, రాగి వర్ణం గల, స్పర్శ లేని మచ్చలుంటే మీ ఇంటి దగ్గరకు వచ్చి సర్వే నిర్వహిస్తున్న సామాజిక ఆశ కార్యకర్తలకు చెప్పి వ్యాధి నిర్ధారణలో సహకరించి, కుష్టు వ్యాధి రహిత సమాజానికి చేయూత నివ్వండని ప్రజలను కోరారు. అదేవిదంగా వ్యాధిని ఆరంభ దశలో గుర్తించి చికిత్స అందిస్తే అంగవైకల్యం రాకుండా నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, మార్కండేయ నగర్ ఆశవర్కర్ మంగ పాల్గొన్నారు.

# విద్యుత్ అభివృద్ధి పనుల పరిశీలన

**తొర్రూర్, ఫిబ్రవరి 11(వార్తా వేదిక సూర్య):** వేసవి ముందస్తు ప్రణాళిక లో భాగంగా తొర్రూరు మండలంలో జరుగుతున్న వివిధ విద్యుత్ అభివృద్ధి పనులను ఎన్‌పిడిసిఎల్ చీఫ్ ఇంజనీర్ శ్రీ రాజు చౌహాన్ మంగళవారం నాడు పరిశీలించారు. తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలో సుమారు 95 లక్షల వ్యయంతో 5 విద్యుత్ నియంత్రికల సామర్థ్యం పెంపు మరియు 6 అదనపు విద్యుత్ నియంత్రికల ఎర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వీటితో పాటు తొర్రూరు మండలంలోని ఇతర గ్రామాల్లో సుమారు 15 లక్షల వ్యయంతో అమ్మాపురం గ్రామంలో మూడు, గుర్తూరు గ్రామంలో రెండు, సోమారం గ్రామంలో రెండు అదనపు విద్యుత్ నియంత్రికలు ఎర్పాటు చేయనున్నారు. అలాగే వ్యవసాయ 11 కే.వి. లైన్లలో లో ఓల్టేజ్ సమస్య తలెత్తకుండా మూడు లైన్ కెపాసిటర్ బ్యాంకులు ఎర్పాటు చేశారు. అంతే కాక ఈ వేసవి ముందస్తు ప్రణాళిక అమలు లో భాగంగా తొర్రూరు డివిజన్ పరిధిలో నాలుగు 33 కేవీ ఇంటర్ లింకింగ్ లైన్ల ఎర్పాటు అలాగే ఏదైనా కారణంతో 33 కేవి లైనులో సమస్య తలెత్తి విద్యుత్ అంతరాయం కలిగి నప్పుడు ఆ సమయాన్ని తగ్గించడానికి వేరొక సబ్ స్టేషన్ కు చెందిన 11 కేవీ లైన్ నుంచి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.








# బౌద్ధనగర్ పలు అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ కంది శైలజ

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 11(వార్త వేదిక సూర్య):** బౌద్ధనగర్ డివిజన్ ఎఆర్ కె నగర్‌లోని మంగళవారం స్థానిక కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ వివిధ అధికారులతో కలిసి నాలా డిసల్టింగ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రజలకి ఏవిధంగా ఇబ్బంది లేకుండా పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా పనుల్లో నాణ్యతమైన విషయంలో రాజీపడకూడదని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈఈ తిరుపతి, ఎఈ లావణ్య, జలసాయి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచనప్పుడు కులగణన సర్వే ఎందుకు చేసిండ్రు?

## - బీసీలను అవమానపరిచిన కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతాం

## - బీసీ నేత లింగంగౌడ్



**సికింద్రాబాద్, ఫిబ్రవరి 11(వార్త వేదిక సూర్య):** గతంలో మాదిరిగానే స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 50 శాతం మించకుండా ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ భావించడం పట్ల బీసీ సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మీరు రిజర్వేషన్లు పెంచినప్పుడు కులగణన ఎందుకు చేసినట్లని ఈ సందర్భంగా మేము ప్రశ్నిస్తున్నాం ?? కేవలం బీసీల ఓట్ల కోసమే 42% రిజర్వేషన్లను స్థానిక సంస్థల్లో పెంచుతామని హామీ ఇచ్చి ఈరోజు మాట మార్చడం తగదని అన్నారు.బీసీలకు రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే కాంగ్రెస్ పార్టీకి స్థానిక తగిన గుణపాఠం చెప్పాలని లింగంగౌడ్ బీసీలకు పిలుపునిచ్చారు.వెంటనే బీసీ ఎమ్మెల్యేలు మంత్రులు ఈ విషయంపై ముఖ్యమంత్రిని నిలదీయాలని కోరారు.

# టియుటిఎఫ్ మాజీ అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శిలకు షోకాజ్ నోటీస్

**సికింద్రాబాద్, ఫిబ్రవరి 11(వార్త వేదిక సూర్య):** టియుటిఎఫ్ యూనియన్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న మాజీ అధ్యక్షుడు శ్రీ తుమ్మ లచ్చిరాం, ప్రధాన కార్యదర్శి పాటిమీది రఘునందన్ రెడ్డిలకు టియుటిఎఫ్ వ్యవస్థాపకులు షోకాప్ నోటీసులను జారీ చేశారు. అప్రజస్వామ్యకంగా నిర్వహించిన ఎన్నికలు జరిపి కొత్త కమిటీని వేసి





వారికి టియుటిఎఫ్ మద్దతు ప్రకటిస్తుందని వార్తాపత్రికల్లో ప్రకటన ఇవ్వడం పట్ల షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు రామినేని వెంకటేశ్వర్లు(ఆర్.వి), ప్రధాన కార్యదర్శి లచ్చుమల్ల వెంకన్న ఒక ప్రకటనలో తెలియజేశారు.

# జాబ్ మేళాకు స్పందన

**ఎల్ బి నగర్, ఫిబ్రవరి 11(వార్తా వేదిక సూర్య):** దిల్ సుఖ్ నగర్ లోని మారుతి టెక్నాలజీస్ లో మంగళవారం నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. డాట్ నెట్ విభాగంలో నియామకాలకు ఈ



మేళాను నిర్వహించారు. మెట్రో లాబ్స్, ఎక్స్ ట్రీమ్ ఇన్ఫర్మాటిక్స్ సంస్థల ప్రతినిధులు హాజరై అభ్యర్థులను ఎంపిక చేశారు. కార్యక్రమంలో మారుతి టెక్నాలజీస్ ఎండీ మారుతి, నియామక సంస్థల ప్రతినిధులు నాగేందర్, సయ్యిద్, శివ, సువర్ణ, పావని, అమూల్య, శైలేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు ఫుట్‌పాత్‌ల అక్రమణల తొలగింపు

**గండిపేట్(వార్త వేదిక సూర్య):** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఫుట్‌పాత్‌ల అక్రమణల తొలగింపు రెండవ రోజు మంగళవారం కూడా కొనసాగాయి.



కమీషనర్ శరత్ చంద్ర ఆధ్వర్యంలో లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీసుల సమక్షంలో భారీ బందోబస్తు నడుమ అక్రమణలను నెలమట్టం చేశారు. అప్ప జంక్షన్ నుంచి టిప్పుఖాన్ బ్రిడ్జీ వరకు వ్యాపారదారులు ఏర్పాటు చేసుకున్న ప్రధాన రహదారి అక్రమణలను కూల్చివేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలు ప్రతిపక్ష నాయకుల అసత్య ఆరోపణలను నమ్మొద్దు



**వలిగొండ ఫిబ్రవరి 11 (వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకోసం చేపడుతున్న ప్రజా పాలనపై ప్రతి పక్ష నాయకులు చేస్తున్న అసత్య ఆరోపణలను, అపోహలను ప్రజలు నమ్మొద్దని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటైన 14 మాసాలలో పేద ప్రజల సంక్షేమం కొరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతులకు 2 లక్షల రుణ మాఫీ చేసిందని, ప్రస్తుతం రైతులకు రైతుభరోసా ఎకరాకు 6 వేల చొప్పున పంపిణీ చేశామని, గత ప్రభుత్వం10సంవత్సరాల పరిపాలనలో పేదలకు ఒక్క రేషన్ కార్డు, ఒక్క ఇల్లు ఇచ్చారా అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇటీవల రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, భూమి లేని పేద కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందజేయడానికి అర్హులైన వారి జాబితా రూపొందించి, లబ్ధిదారులకు పంపిణీ చేయడానికి సన్నాహాలు చేపడుతుంటే ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వం పై విమర్శలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టుస్తున్నారని, వారి మాటలు నమ్మొద్దని ఆయన అన్నారు. భువనగిరి నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధికి బిటి రోడ్లకు, సిసి రోడ్లకు, సంగెం గ్రామం వద్ద మూసి వంతెనకు, వలిగొండ నాగారం మూసి వంతెనపై మరమ్మతులు, సాగు నీటి కాల్వల అభివృద్ధికి సుమారుగా 700 కోట్లు నిధులు తీసుకురావడం జరిగిందని, మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణకై 30 సంవత్సరాలుగా పోరాటం చేశారని, ఎస్సీ సమస్యల పరిష్కారానికి వర్గీకరణ అమలు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కె దక్కిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అధికారులు 55 రోజులు కష్టపడి పారదర్శకంగా కుల గణన చేపడితే మాజీ మంత్రి కేటీఆర్ పనిలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీ స్థానాలు దక్కించుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ సోషల్ మీడియాను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ఇలాంటి పరిస్థితిలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక మార్కెట్ ఛైర్మెన్ భీమా నాయక్, పాశం సత్తిరెడ్డి, చిట్టెడి జనార్దన్ రెడ్డి, నూతి రమేష్, తుమ్మల యుగందర్ రెడ్డి, బాతరాజు బాల్ నర్సింహా, బెలిద నాగేశ్వర్, సామ రాం రెడ్డి, బద్దం సంజీవరెడ్డి, కంకల కిష్టయ్య, చిలుగూరి సత్తిరెడ్డి, బత్తిని లింగయ్య, సహదేవ, ఉక్కుర్తి స్వామి, కొత్త వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమానికి ప్రభుత్వం కృషి



**భూదాన్ పోచంపల్లి ఫిబ్రవరి 11 ( వార్తా వేదిక సూర్య):** భువనగిరి నియోజకవర్గంలో పలుఅభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవ కుమార్ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం కుంభం అనిల్ కుమార్ రెడ్డి కృషి చేస్తుంటే ఆయనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, పత్రికలో వచ్చిన వార్తల పట్ల ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్ష నాయకులు చేస్తున్న ఆసత్య ఆరోపణల ను నమ్మవద్దని అన్నారు. యునెస్కో అవార్డు పొందిన భూదాన్ పోచంపల్లి లో మినీ ట్యాంక్ బండ్ ఏర్పాటుకు రూ. 9.5 కోట్లు మంజూరు, 500 కోట్లతో పిల్లాయిపల్లి,ధర్మారెడ్డి పల్లి, బు నాది కానీ కాల్వ ఆధునీకరణ పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. 32 రూట్లలో బస్సుల సౌకర్యం , 56 కోట్ల (సిఆర్ఆర్) నిధులతో రోడ్డు పనులు, 15 కో ట్ల తో బీటీ రోడ్డు పనులు, ఈజీఎస్ నుండి ఒక కోటి 20 లక్షలు, హెచ్ఎండిఏ 20 కోట్లతో సీసీ బీటీ రోడ్లు మూసి వంతెన పనులు పలు అభివృద్ధి పనులు , మండలానికి 90 కోట్ల నిధులతో అంతర్గత రోడ్లు, మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. హ్యాండ్లూమ్ పార్కులో పెట్టుబడిదారులతో ఆర్గనైజింగ్ ఆధ్వర్యంలో ఉపాధి కల్పించేందుకు తగిన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. నియోజకవర్గంలో 40 ఏళ్లలో చరిత్రను తిరిగేసిన మహా నాయకుడు అని అన్నారు. ప్రభుత్వం రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, భూమిలేని పేద కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందజేయడానికి అర్హులైన జాబితా రూపొందించి లబ్ధిదారులకు పంపిణీ చేయడానికి సన్నాహాలు చేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, మాజీ ఎంపిటిసి కొట్టం కరుణాకర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మునుకుంట్ల చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి గునిగంటి వెంకటేష్ , కార్యదర్శులు సామల రాజిరెడ్డి, కుక్క కుమార్, ముప్పిడి శ్రీను,కీర్తి సంజీవ, సయ్యద్ ఎజాస్, యువజన కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి జింకల జయ సూర్య, నాయకులు మెరుగు శశికళ, వేముల ఆనంద్, రామస్వామి బాల్ రెడ్డి, రుద్ర చందు , తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే బాధ్యత నాదే : సామేల్



**మోత్కూరు, ఫిబ్రవరి 11 (వార్త వేదిక సూర్య):**
రానున్నతెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను తుంగతుర్తి నియోజకవర్గంలో గెలిపించే పూర్తి బాధ్యత నాదేనని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ అన్నారు.మంగళవారం నాడు మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్తల సమావేశంలో పాల్గొని అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు.25 రూకోట్లతో మోత్కూరు మున్సిపాలిటీ అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నాని అన్నారు.గత పదేళ్లుగా తెలంగాణ ను సర్వనాశనం చేసి నేడు కొండగల్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ దిగాలని అర్ధం పర్థం లేకుండా మాట్లాదుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలో ఇచ్చిన హామీలలో భాగంగా దేశ చరిత్రలోనే 2 లక్షల ఓకే సారి రైతు రుణమాఫీ చేసిన తమదేనని అన్నారు.ఎస్.సి.వర్గీకరణ తో పాటు బీసీ కులగణన చేపట్టిన కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలపకుండా అవాకులు చెవాకులు పేలుతున్నారని ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో అన్నిగ్రామ శాఖల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమస్యలు తమ దృష్టికి నేరుగా చెప్పుకోవచ్చని భరోషా కల్పించారు ఆయా సమస్యలను పరిష్కారం కృషి చేస్తానని సామేల్ హామీ ఇచ్చారు ఎమ్మెల్సీ ఎన్నికలో కనీసం అభ్యర్థిని నిలిబెట్టుకోలేని స్థితిలో బి.ఆర్.ఎస్. పార్టీకి ఉందని విమర్శించారు. ఢిల్లీలో క్రేజీవాల్ ఓడితే కాంగ్రెస్ పార్టీ కి ఏం సంబంధమని సామేల్ ప్రశ్నించారు.

కాంగ్రెస్ పార్టీ 126 ఏళ్ల చరిత్ర ఉందని ఈ పార్ట్ పేదల గుండెల్లో నిలిచిన పార్టీ వ్యాఖ్యానించారు.బి.ఆర్.ఎస్. హయాంలో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు మున్నాళ్ల ముచ్చటగా మిలిగిందని అదే కాంగ్రెస్ పార్టీ కట్టిన నాగార్జున సాగర్ లాంటి ప్రాజెక్టులు ఎన్నో ఉన్నాయని అవి ఇప్పటికే చెక్కు చెదరలేదని సామేల్ గుర్తు చేశారు.ఈ సమావేశంలో. ఏ. పి.ఐ.డి.సి.మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, సింగిల్ విడో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, గుర్రం లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కళ్యాణ్ చక్రవర్తి,పొలినేని ఆనందమ్మ, సుంకిషాల అనిల్ , కలిమెల నర్సయ్య, చింత గణేష్ ,బండారు వెంకట్ రెడ్డి, బాలెంల మధు, సమ్మయ్య బండెల రవి, తదితరులు పాల్గొన్నారు.

# జనంపల్లి గురుకులంలో వైద్య శిబిరం

**రామన్నపేట: ఫిబ్రవరి 11 (వార్తా వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని జనంపల్లి గురుకుల పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మంగళవారం మునిపంపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. సాధారణ చర్మ వ్యాధులు గజ్జి, తామర ,శీతకాల చర్మ వ్యాధులు ఎలర్జీ మరియు జలుబు, దగ్గు, జ్వరం ఉన్నవారికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.

ఈ ఈ వైద్య శిబిరంలో డాక్టర్ నాగరాజు, డాక్టర్ ప్రవీణ్, రామన్నపేట మండలం వైద్యాధికారి డాక్టర్ అశ్విన్ కుమార్, తహసిల్దార్ లాల్ బహదూర్ ,ఎంపీడీవో యాకూబ్ నాయక్, ప్రిన్సిపల్ రాజు, డాక్టర్ వెంకట్, డాక్టర్ చందస్వి, సూపర్వైజర్లు చంద్రకళ , ఎంపీఈఓ గోపాల్, హెచ్ఎస్ శ్రావణి ,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో మహిళ ఉపాధ్యాయురాలు మృతి

**మోత్కూరు ఫిబ్రవరి 11 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం బొడ్డుగూడెం -చౌళ్ల రామారం గ్రామాల మధ్య గుర్తు తెలియని వాహనం స్కూటీని ఢీకొనడంతోమహిళ ఉపాధ్యాయురాలు మృతి చెందిన ఘటన మంగళవారం నాడు చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మోత్కూరు మండలం దాచారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ సబ్జెక్టు ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న మహ్మద్ కుర్శియా జబీన్ (50) పాఠశాల కాంప్లెక్స్ సమావేశం.. అడ్డగూడూరు మండల కేంద్రంలో ఉండటంతో స్కూటీపై అక్కడికి వెళ్తున్న క్రమంలో ఈ ఘటన చోటు చేసుకుంది.ఈ ప్రమాదంలో ఉపాధ్యాయురాలు స్పాట్లో మృతి చెందారు.దాచారం గ్రామంలో స్థానికంగా ఉంటూ పాఠశాల విధులు నిర్వహిస్తున్నారు.ఆమె కు



ముగ్గురు పిల్లలు ఉన్నట్లు తెలిసింది. స్థానికంగా ఉంటూ పలువురికిఆదర్శం నిలిచిన ఆ ఉపాధ్యాయురాలు పాఠశాలలో చదువులు చక్కగా బోధించేందుకు ఆ మహిళ ఉపాధ్యాయురాలు స్థానికంగా ఉంటూ విద్యార్థులకు ఎల్లవేళలా అందుబాటులో సేవే లక్ష్యంగా పని చేశారు. ఇటీవల పాఠశాలలో విద్యార్థులందరికీ తన స్వంత ఖర్చులతో..ఉచితంగా పాఠశాలలో పెన్నులు, భాగ్యులు, నోట్ బుక్స్ అందించటంతో పాటు పేద విద్యార్థులకు తన వంతుగా సహకారం అందజేసినట్లు గ్రామస్థులు తెలిపారు..ఇంగ్లీష్ లో అనర్గళంగా బోధించి వారి నుండి సమాధానం వచ్చే వరకు గట్టి ప్రయత్నం చేశారని విద్యార్థులు కన్నీటి పర్యంతమైవుతూ విలపించారు. ఆమె మృతి పట్ల మండల విద్యాధికారి (ఎం. ఈ.ఓ) తీపిరెడ్డి గోపాల్ రెడ్డి , ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు సంతాప వ్యక్తం చేశారు.






## ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు పంపిణి

**వలిగొండ ఫిబ్రవరి 11 (వార్త వేదిక సూర్య):**
వలిగొండ మధిర మల్లేపల్లికి గ్రామానికి చెందిన వారు అనారోగ్యానికి గురై ఆసుపత్రి పాలు కావడంతో వారికి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి యార శ్రీశైలం కు 39 వేలు, యార జ్యోతికి 18 వేల రూపాయల చెక్కులను స్థానీక కాంగ్రెస్ నాయకులు మంగళవారం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బండి నర్సింహా, పల్లెర్ల రాజు, రేగు శ్రీను, పల్లెర్ల సుధాకర్, ఈతాప నర్సింహా, రేగు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న దిష్టిబొమ్మ దగ్ధం

**మోత్కూరు ఫిబ్రవరి 11 (వార్త వేదిక సూర్య):** రెడ్డి కులాలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న దిష్టిబొమ్మను మండలంలోని ముషిపట్ల గ్రామంలో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దహనం చేశారు. గత ఏడాది ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో అన్ని కులాలను ఉపయోగించుకొని, నేడు ఎమ్మెల్సీ ఎన్నిక కాగానే



మల్లన్న మా తమ కులాన్ని కించపరిచే అవహేళన చేయడంఎంతవరకు సమంజ సమన్నారు. ఇప్పటికైనా తమపై చేసిన వ్యాఖ్యలు మల్లన్న వెంటనే కోరారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం సోలిపురం చెన్నారెడ్డి , వెలిమినేటి నవీన్ రెడ్డి, యానాల దామోదర్ రెడ్డి,ముప్ప,రాజిరెడ్డి, కొణతం రాంరెడ్డి, పైళ్ల సత్తి రెడ్డి, వెంకట్ రెడ్డి, పాటి శ్రీనివాస్ రెడ్డి, బీమిడి అరుణ, కొని మంగమ్మ, ముప్ప వరమ్మ, లావణ్య ,అండమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి

**మోత్కూరు, ఫిబ్రవరి 11 (వార్త వేదిక సూర్య):** పండిత్ దీన్ దయల్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బి.జె.పి.జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నర్సయ్య, పట్టణ అధ్యక్షులు చాడ మంజుల అన్నారు. మంగళవారం నాడు



మోత్కూరులో జ్యోతిరావు పూలేచౌరస్తా వద్ద పండిత్దీన్దయల్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిద్ధాంతం కోసం పని చేసిన ఆయన ఆశయాలు దేశ వ్యాప్తంగా విస్తరించిందని ఆయన సేవలను కొనియా డారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధికార ప్రతినిధి గౌరు శ్రీనివాస్ జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి పోచం సోమయ్య చేకూరి మల్లేశం కందుకూరి ప్రకాష్ జినుకల దశరథ అన్నెపు సత్యనారాయణ శీను రమేష్ యాదగిరి మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు బొడ్డుపల్లి రేణుక తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు ఇచ్చే పెన్షన్ 300 నుంచి 5000 పెంచాలని డిల్లీలో ధర్నా

**మోత్కూరు ఫిబ్రవరి 11( వార్త వేదిక సూర్య):** వికలాంగులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 300రూ ..పెన్షన్ నుంచి 5000 రూ..వరకు పెంచాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో మంగళవారం నాడు దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ ధర్నా చౌక్ ధర్నా నిర్వహించినట్లు ఆ సంఘం యాదాద్రి భువనగిరి డివిజన్ ప్రధాన కార్యదర్శి గడ్డం యాదగిరి మోత్కూరు మండల అధ్యక్షులు ఎర్రవెల్లి నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగులకు




జాతీయ ఉపాధి హామీ పథకంలో 200 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు వికలాంగుల కోటలో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని , అన్ని రైళ్లలో ఉచితంగా ప్రయాణించేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికై కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వారి వెంట ఉపాధ్యక్షులు చేతరాశి నరేష్, గజ్వేల్ మల్లిఖార్జున్, దాసరి ఏలెందర్ , మహేష్ తదితరులు పాల్గొన్నారు.










# వైభవోపేతంగా భూనీలాదేవి-రంగనాయక స్వామి కళ్యాణం

**భూదాన్ పోచంపల్లి ఫిబ్రవరి 11 (వార్త వేదిక సూర్య):** మండలలోని పెద్ద రావులపల్లి గ్రామంలో భూనీలాదేవి – రంగనాయక స్వామి కళ్యాణం మంగళవారం వైభవో పేతంగా జరిగింది. ఆలయ ప్రాంగణంలో పూలతో సర్వాంగ సుందరంగా ఏర్పాటు చేశారు.

నల్ల తీగల రామానుజాచార్యుల ఆధ్వర్యంలో వేదికపై స్వామి అమ్మవారల ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో ధరింపజేసి కళ్యాణాన్ని వేద పండితుల మంత్రో చరణాలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. గ్రామ పురవీధుల్లో స్వామివారి ఊరేగింపు కార్యక్రమం కనుల పండువ గ జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి ప్రతినిధులు, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన కనకదుర్గమ్మ ఉత్సవాలు

**ఆత్మకూరు (ఎం) ఫిబ్రవరి 11 (వార్త వేదిక సూర్య):** మండల కేంద్రంలోని శ్రీ కనకదుర్గమ్మ దేవాలయ ప్రథమ వార్షికోత్సవాలు మంగళవారం ముగిశాయి. చివరి రోజు అమ్మ వారికి వడి బియ్యం పోసి నూతన వస్త్రాలు పెట్టి, మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం అన్నదాతలు ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లతో ప్రదక్షిణలు నిర్వహించారు. రాత్రి మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పంచారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చేర్మెన్ ఏనుగు సురేందర్ రెడ్డి, ఏనుగు సగందిని, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

# వంశీ కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శ

**మోత్కూరు, ఫిబ్రవరి 11 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామానికి దొండ వంశీ (22) అనే యువకుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.నిరుపేద కుటుంభమైన వంశీ కుటుంబాన్ని మంగళవారం ఎమ్మెల్యే



మందుల సామేల్ పరామర్శించి 5వేలు ఆర్థిక సహాయం అందించారు.ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు, మాజీ సర్పంచ్ ఎర్రవెల్లి యాదయ్య,మాజీ ఎంపిటిసి లెంకల వేణు, అంబటి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆధిపత్య పోరులో అభివృద్ధిలో ఆమడ దూరం

**మోత్కూరు ఫ్రిబ్రవరి 11(వార్త వేదిక సూర్య):**



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధిపత్య పోరులో నలిగిపోతున్నాదే అభివృద్ధి లో ఆమడ దూరంలో ఉందని మోత్కూరు మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ కొనతం యాకుబ్ రెడ్డి అన్నారు. ప్రధానంగా తుంగతుర్తి నియోజకవర్గంలో గత ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అభివృద్ధి చేసిన పనులుతప్ప కాంగ్రెస్ అభ్యర్థి గెలిచి ఏడాదైన ఏ మాత్రం అభివృద్ధికి నోచుకోలేదన్నారు.గత ప్రభుత్వం నిధులతో విడుదల చేసిన నెట్టుచేస్తు న్నారని ఈ ప్రభుత్వం నైయ పైసా కేటాయింపులు లేవని ఒక ప్రకటనలో తెలిపారు.

# విజేతలకు బహుమతులు ప్రధానం

**రామన్నపేట :ఫిబ్రవరి 11( వార్త వేదిక సూర్య):** రామన్నపేట మండలం లోని ఉత్తటూరు గ్రామంలో గొర్ల నరేష్ జ్ఞాపకార్థం నిర్వహించినటువంటి ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఉత్తటూరు VS వట్టిమర్తి జై భారత్ గ్రామానికి జరిగిన ఫైనల్‌లో ఉత్తటూరు గ్రామం విజయం



సాధించింది మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా బషీర్ మ్యాన్ ఆఫ్ ది సీరియస్‌గా మేడి మల్లేష్ నిలిచారు విజేతలకు మంగళవారం గొర్ల నరసింహ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జట్టి బాల మల్లయ్య , కోళ్ల స్వామి, పోతుల మచ్చ గిరి, పొనుగోటి కిషన్ రావు, గడ్డమీది రాంబాబు, పట్టేదా ప్రవీణ్, మంద నిఖిల్, బైరబోయిన గోపాలకృష్ణ ,ఉయ్యాల రాకేష్, మేడి రాజు తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీ 18 వ వార్డు ఓంనగర్ కాలనీలో సీసీ రోడ్డు పనుల ప్రారంభం

### పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు గోకరి సురేష్ గౌడ్

**గండిపేట్, (వార్త వేదిక సూర్య) :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ 18 వ వార్డు ఓంనగర్ కాలనీలో ప్రజల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేయడం జరుగుతుందని కాంగ్రెస్ నాయకులు గోకరి సురేష్ గౌడ్ అన్నారు. మంగళవారం సీసీ రోడ్డు పనులను స్టార్ట్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు గోకరి సురేష్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజలకు ఎదురయ్యే ప్రతి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. మంచినీరు, రోడ్లు, వీధిదీపాలు, డ్రైనేజీ వంటి సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందని వెల్లడించారు.



# అంగన్వాడీ కేంద్రంలో టీచర్ అవకతవకలపై సూపర్వైజర్ మంజుల ఆగ్రహం..

**దేవరకొండ, ఫిబ్రవరి 11 న్యూస్(వార్త వేదిక సూర్య):** నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి మండల పరిధిలోని చింతకుంట్ల గ్రామపంచాయతీ పరిధిలోని దేశ్ ముఖ్ వారికుంటలో అంగన్వాడీ కేంద్రంలో తల్లితండ్రుల పిర్యాదు మేరకు అంగన్వాడి టీచర్ ఇష్టానుసారంగా రాసిన పేర్లను తొలగించిన అంగన్వాడీ సూపర్వైజర్ మంజుల అప్పడి సూపర్వైజర్ రాధిక మేడం గారికి ఇష్టాను సారముగ్గా రాసిన పేర్లు & పిల్లలకు సరిగ్గా క్రమశిక్షణ,చదువు ఏవి చెప్పకుండా సమయానికి రాకుండా ఇష్టం వచ్చినట్టు చేస్తున్న నేపథ్యంలో గ్రామస్తులు & తల్లితండ్రులు అప్పుడు పిర్యాదు చేయడం జరిగింది.. అప్పుడు మేడం సీరియస్ గా అంగన్వాడీ టీచర్‌కి అగ్రహించడం జరిగింది ఇలాంటివి మరొకసారి జరగకుండా చూసుకుంటామని గ్రామస్తులకు సూచించడం జరిగింది.




అప్పుడు మేడం రాధిక పేర్లు తొలిగించినప్పటికి మరల పునరుత్తావడం కావడంతో గ్రామస్తులు నిలదీశారు. వెంటనే స్పందించిన సూపర్వైజర్ మంజుల పేర్లను గ్రామస్థుల ముందే ఆన్లైన్ నుండి తొలగించడం జరిగింది. జరిగిన దానికి మేడం ఊరి ప్రజలకు & తల్లిదండ్రుల్ని ఇలాంటివి జరిగినా ఏం అయిన విధుల నుండి తొలగిస్తామని చెప్పారు. ఎవరు అయిన సక్రమంగా డ్యూటీలకు వెళ్లకుండా సమయానికి రాకున్నా సీ.ఎల్. లేకుండా ఉంటే ఎంతటి వారయినా ఉపేక్షించం అని సూపర్వైజర్ హెచ్చరించారు.

# పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 11(వార్తా వేదిక సూర్య):** అనారోగ్యంతో బాధపడుతు ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న 17వ వార్డుకి చెందిన కొండ రాములు ని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం 06వ వార్డుకి చెందిన




గుల్లోజు పాపయ్య గారు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు..అనంతరం 06వ వార్డుకి చెందిన కొండ లింగయ్య అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు..అనంతరం అనారోగ్యంతో బాధపడుతు ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న 19వ వార్డుకి చెందిన చెవుగోని సైదులు, చెవుగోని వెంకన్న ని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి




తెలుసుకున్నారు.

అనంతరం 18వ వార్డుకి చెందిన చిన్నెని సైదులు ప్రమాదవశాత్తు గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుడంగా వారిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు..

# చొరవ చూపాలి

### మణికొండ మున్సిపల్ అధ్యక్షుడు సీతారాం దూళిపాల

**గండిపేట్, ఫిబ్రవరి 11(వార్తా వేదిక సూర్య):** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న మంచినీటి సమస్యలను పరిష్కరించాలని బీఆర్ఎస్ పార్టీ మణికొండ మున్సిపల్ అధ్యక్షుడు సీతారాం దూళిపాల జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డిని కోరారు. ఈ మేరకు ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఖైరతాబాద్‌లోని జలమండలి కార్యాలయానికి తరలివెళ్లి ఎండీని మర్యాదపూర్వకంగా కలసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో భూగర్భ జలాలు అడుగంటిన కారణంగా బోర్లు ఎండిపోతున్నాయని ప్రజలు నీటికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ మేరకు ట్యాంకర్లను ఏర్పాటు చేయాలన్నారు. నెమలి నగర్ లో స్థలం కేటాయించిన చోట రిజర్వాయర్ నిర్మించాలని గోల్కొండ హిల్స్ కాలనీ వారు రిజర్వాయర్ నిర్మించడానికి తగినంత స్థలం కేటాయించేందుకు ముందుకు వచ్చారని, ఆ స్థలంలో సైతం రిజర్వాయర్ ను నిర్మించాలని అన్నారు. ప్రస్తుతం నీటి కనెక్షన్ల కొరకు అర్జీ పెట్టుకుని సాంకేతిక కారణాల వల్ల జలమండలి వారు కనెక్షన్ ఇవ్వలేని కారణంగా



టెంపరరీ క్యాన్ నెంబర్లు ఇవ్వాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో కొన్ని గేటెడ్ కమ్యూనిటీలకు డిస్ట్రిబ్యూషన్ లైన్ వేయకుండా మెయిన్ లైన్ నుంచి కనెక్షన్ ఇచ్చిన కారణంగా రాబోవు కాలంలో మణికొండ వాసులు మంచినీటి ఎద్దడిని ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. దీంతో డిపార్ట్మెంట్కు ఆదాయ వనరుల్లో కోత పడనుందని వివరించారు. పంచవటి ఇతర కాలనీలలో ఒక గంట సమయం నీటి సరఫరా చేయాల్సి ఉండగా 40 నుంచి 45 నిమిషాలు మాత్రమే నీటి సరఫరా చేస్తున్నారన్నారు. కావున సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరామని, దీంతో అధికారులు సానుకూలంగా స్పందించారని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్ రావు, ఉపేందర్నాథ్ రెడ్డి, ఎర్పుల శ్రీకాంత్, సంగం శ్రీకాంత్, గోరుకొంటి విఠల్, రామసుబ్బ రెడ్డి, భాను చందర్, ఆరీఫ్ మొహమ్మద్, బొడ్డు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

# ఎంజీఐటీలో జాతీయ నైపుణ్య అభివృద్ధి కార్యక్రమం

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** మహాత్మా గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఇంజనీరింగ్ స్టాఫ్ కళాశాల ఆఫ్ ఇండియాతో కలిసి ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన క్రింద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ లపై జాతీయ నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ఏఐ, ఎంఎల్ లో పరిశ్రమ – సంబంధిత నైపుణ్యాలను అందించడం ద్వారా వారి ఉపాధి అవకాశాలను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. విజయవంతంగా కోర్స్ ను పూర్తి చేసిన వారికి ఏఐ అండ్ ఎంఎల్ ఇంజినీర్లుగా సర్టిఫికేట్లు ప్రదానం చేయబడతాయి. సీఎస్ఈ, సీఎస్ ఎం, సీఎస్డీ, ఐటీ, సీఎస్బీ విభాగాల నుండి మొత్తం 90 మంది విద్యార్థులు ఈ ప్రతిష్ఠాత్మక ప్రోగ్రామ్ కోసం ఎంపికయ్యారు. ఈ సమావేశాన్ని ఎంజిఐటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.చంద్ర మోహన్ రెడ్డి, ఈఎస్సిఐ డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వర్ రావు, ఎంజిఐటీ ప్రొఫెసర్ డాక్టర్ టివి రజినీకాంత్, ఫ్యూచర్లీ ఇంక్ సహ – స్థాపకుడు ప్రమోద్ చింతపేంట, ఎంజిఐటీ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ మిస్ శాంత కె. నుతలపాటి, ఈఎస్సిఐ నోడల్ ఆఫీసర్ మిస్టర్ సాయి కిషోర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జి.చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాల ప్రాముఖ్యతను, ప్రస్తుత ప్రపంచంలో కృత్రిమమేధకు పెరుగుతున్న ప్రాధాన్యతను నొక్కిజెప్పారు. ఎస్కి డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వర్ రావు, కోర్సు నిర్మాణం, ఈఎస్ సీఐ ద్వారా అందించబడే వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టివి. రాజినీకాంత్, ప్రమోద్ చింతపేంట తదితరులు పాల్గొన్నారు.




# మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి

**వలిగొండ ఫిబ్రవరి 11 (వార్తా వేదిక సూర్య):** మహిళలు అన్ని రంగాలలో రాణించాలని జిల్లా మహిళా సాధికారిత కేంద్రం కోఆర్డినేటర్ నిఖిత అన్నారు. మంగళవారం మండలంలోని ఏదుళ్లగూడెంలో గల అంగన్వాడీ కేంద్రంలో జిల్లా మహిళా సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడావో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మహిళలకు గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధితాచట్టం పై అవగాహన కల్పించి, మహిళలు అన్ని రంగాలలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హర్ష, రేణుక, సుశీల, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి కళ్యాణం మరియు రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గం నాయకులు వడ్త్య రమేష్ నాయక్


**దేవరకొండ ఫిబ్రవరి 11 (వార్తా వేదిక సూర్య):** ప్రతి ఒక్కరు చెన్నకేశవ స్వామి అనుగ్రహం పొందాలి అని మంగళవారం కొండమల్లేపల్లి మండలం చెన్నారం గ్రామపంచాయతీ పరిధిలో కొలువైన శ్రీ శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి కళ్యాణం మరియు రథోత్సవం కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి పూజా కార్యక్రమంలో నిర్వహించిన బి.ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు రమేష్ నాయక్ ను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానం చేసినారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు గ్రామ పంచాయతీప్రజలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు



# మిత్రుని కుటుంబానికి దోస్తుల చేయూత

### - కూతురి పేరిట ఫిక్స్ డిపాజిట్ ..

**పెద్ద శంకరంపేట్, ఫిబ్రవరి 11,(వార్త వేదిక సూర్య):** చదువుకుని కలిసి నడవడమే కాదు భౌతికంగా తమను వదిలేసి వెళ్ళినా నీకు మేమున్నామంటూ దోస్తులు తమ తోటి మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచారు. అనారోగ్యంతో మృతి చెందిన మిత్రుడి కూతురు పట్ల తమ ఔదార్యాన్ని చాటుకుని శభాష్ అనిపించుకున్నారు..మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట లోని ఇంటర్మీడియట్ 2001-2004 ఇంటర్ లో చదువుకున్న



విద్యార్థులలో కొత్వాన్ పల్లికి చెందిన తోటి మిత్రుడు నవీన్ గత కొన్ని రోజుల కిందట అనారోగ్యంతో మరణించాడు. మిత్రుడి కుటుంబ పేదరిక పరిస్థితిని గమనించిన మిత్రులు తమ వంతుగా సహాయం గా సుకన్య సమృద్ధి యోజన పథకంలో మిత్రుడు నవీన్ కూతురు పేరు మీద మంగళవారం పెద్ద శంకరంపేట పోస్ట్ ఆఫీస్ లో 43 వేల రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేశారు.. తమ కూతురు భవిష్యత్ కు తోడ్పాటును అందించిన వారికి మృతుడి కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాండ్ల సర్వేశ్వర్.. మెట్ల సుధీర్.. గొట్టిముక్కల శ్రీనివాస్.. ఏ శ్రీనివాస్..రమేష్ శ్రావణి..స్వప్న.. సురేఖ..వసంత..శ్రీలేఖ.. మిత్రులు పాల్గొన్నారు..







## ఐద్వా జాతీయ మహాసభలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి

**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 11(వార్తా వేదిక సూర్య):**
బెంగుళూరు నగరంలో జరుగుతున్న ఐద్వా జాతీయ సిఈసి సమావేశాల్లో నల్లగొండ జిల్లా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి పాల్గొన్నారు. ఈ సమావేశాల్లో వర్క్ రిపోర్టు ను ప్రవేశపెట్టారు.

## ఇండియన్ స్కూల్ ఒలంపియాడ్ (ఐ ఎఫ్ ఎస్ ఓ)లో సందీప్ స్కూల్ అరుదైన ఘనత

**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 11(వార్తా వేదిక సూర్య):**
హైదరాబాదులో జరిగిన ఇండియన్ ఫస్ట్ స్కిల్ ఒలంపియాడ్ రాష్ట్రస్థాయి లో జరిగిన లెవెల్ టూ పోటీ పరీక్షల్లో నల్లగొండ పట్టణం లోని సందీప్ స్కూల్ కు చెందిన ఆరుగురు విద్యార్థులు తమ అత్యుత్తమ మేధ సంపత్తి తో సెకండ్ స్థాయి లో నిలిచి 25 వేల చెక్కును మరియు ప్రశంశ పత్రాలను అందుకున్నారు. ఈ పోటీ పరీక్ష చాలా పాఠశాలల నుండి వచ్చిన పోటీ ని తట్టుకొని 2 స్థాయి కి వెళ్ళిన సందీప్ స్కూల్ విద్యార్థు లను పాఠశాల వ్యవహర్త గానూతల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. ఇది సందీప్ స్కూల్ సాధించిన




అతి గొప్ప ఘనత అని మున్ముందు జాతీయ స్థాయి కి మా పాఠశాల విద్యార్థులు వెళు‌న్నారని ఇది విద్యార్థుల మేధా సంపత్తికి, భవిష్యత్ లో ఉన్నత స్థాయి కి చేరడానికి సందీప్ పాఠశాల యాజమాన్యం కృషి చేస్తుందని విద్యార్థులను అభినందించారు.

## కళేబరాలకు తరలిస్తున్న గోవుల పట్టివేత

**దేవరకొండ ఫిబ్రవరి 11 (వార్తా వేదిక సూర్య):**
కొండమల్లేపల్లి మండల పరిధిలోని చింత చెట్టు తండా గ్రామ పరిధిలో గల జేత్య తండా నుండి మంగళవారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో హనుమంతు, గణేష్, జహంగీర్, గణేష్ అనే వ్యక్తులు కొండమల్లేపల్లి చౌరస్తా మీదుగా బొలెరో వాహ నంలో 10 గోవులను విచక్షణారహితంగా పడవేసి హైదరాబాదు కళేబరాలకు తరలిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు స్థానిక చౌరస్తాలో పోలీసులు తనిఖీలు చేసి అట్టి గోవులు ఉన్న బొలెరో వాహనాన్ని పట్టుబడి చేసి పోలీస్ స్టేషన్



కు తరలించడం జరిగింది. సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసి అట్టి గోవులను వెల్దండ గోశాలకు తరలించినట్లు స్థానిక కొండమల్లేపల్లి ఎస్సై రామ్మూర్తి తెలిపారు.

## దామెర భీమనపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పలకలు, నోటుబుక్కులు,పెన్సిల్స్ పంపిణీ

**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 11(వార్తా వేదిక సూర్య):** మండలంలోని దామర భీమనపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం శ్రీ భూవి ప్రాపర్టీస్ వైస్ ప్రెసిడెంట్ కాసాని జానయ్య,జనరల్ మేనేజర్, రిటైర్డ్ ఎంఈఓ జటావత్ చంద్రుడు నాయక్ ఆధ్వర్యంలో పలకలు, బలపాలు, నోట్ బుక్కులు, పెన్సిల్స్ తదితర సామాగ్రిలను పంపిణీ




చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు.ఈ నోటుబుక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం,ఉపాధ్యాయులు వై.మంజులత,కొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ రైల్వే స్టేషన్‌లో రైల్వే కార్మికుల సంబరాలు

**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 11(వార్తా వేదిక సూర్య):**
దక్షిణ మధ్య రైల్వేలో నల్లగొండ జిల్లా ప్రాంతంలోని పగిడిపల్లి నుండి విష్ణుపురం వరకు గుంటూరు డివిజన్‌లో కొనసాగింది.రైల్వే కార్మికుల ఆందోళన, విజ్ఞప్తుల మేరకు ఆనాటి నల్లగొండ లోకసభ సభ్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు భువనగిరి లోక్ సభ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ ప్రాంతాన్ని గుంటూరు డివిజన్ నుండి సికింద్రాబాద్ డివిజన్ లో విలీనం చేయాలని రైల్వే ఉన్నతాధికారులకు, రైల్వే మంత్రికి ప్రతిపాదనలు పంపించి రైల్వే కార్మికుల ఉద్యోగుల సమస్య పరిష్కారానికి తీవ్రమైన కృషి చేశారు.

ఇరువురు లోకసభ సభ్యుల కృషి ఫలితంగా సదరు రైల్వే ప్రాంతాన్ని సికింద్రాబాద్ డివిజన్‌లో కలిపినందుకు రైల్వే కార్మికులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. లోకసభ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

గతంలో గుంటూరుకు వెళ్లడానికి తీవ్ర వ్యయ, ప్రయాసలకు గురైన కార్మికులకు, ఉద్యోగులకు రైల్వే శాఖ నిర్ణయంతో భారీ ఊరట కలిగింది. దాదాపుగా 1,000 మంది ఉద్యోగులు మరియు వారి కుటుంబాలకు, పిల్లల చదువులకు సికింద్రాబాద్ ప్రాంతం అనువుగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.

నల్లగొండ జిల్లా కేంద్రంలో రైల్వేస్టేషన్‌లో రైల్వే కార్మికులు సంబరాలు జరుపు కున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కార్మికుల సమస్యలను ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకు వచ్చినప్పుడు, వారి సమస్యల పట్ల సానుభూతితో, మాన



వత్వంతో స్పందించి ఉన్నతాధికారులకు, రైల్వే మంత్రికి ప్రతిపాదనలు పంపించి సమస్య పరిష్కారానికి కృషి చేశారు అన్నారు. ఈ సమస్యతో సతమతమైన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఇరువురు లోక్‌సభ సభ్యులకు రుణపడి ఉంటారని అన్నారు. కార్మికులు ఉద్యోగులు జిల్లా ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ కవి, గాయకుడు అంబటి వెంకన్న, గిరి చైతన్య, సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయి సంఘ్ నడికుడి బ్రాంచ్ చైర్మెన్ వెలిజల రమేష్, రైల్వే ఇన్స్టిట్యూట్ ట్రెజరర్ పీ మల్సూరు, జోనల్ యూత్ మెంబర్ జానపాటి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు సిహెచ్ వెంకన్న, సిహెచ్ శ్రీనివాస్, రామాచారి, మ్యాగి రవి, అంజయ్య, శ్రీశైలం, రాంబాబు, సుధాకర్, వినోద్, నాగరాజు, శ్రీను, జగదీష్, వెంకటేశ్వర్లు, కిరణ్, నరేష్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# మరణానంతర నేత్రదానానికి విశేష స్పందన

### ప్రజలలో పెరుగుతున్న అవగాహన

### ఒకరి నేత్రదానం ఇద్దరు కార్నియల్ అంధులకు కంటిచూపు ప్రధానం

**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 11(వార్తా వేదిక సూర్య):**
కనగల్లు మండలం, ధర్వేశ్ పురం గ్రామం, మాజీ సర్పంచ్, కీ.శే. కామ్రేడ్ జినుకుంట్ల లింగయ్య (87) తేదీ. 10-02-2025, సోమ వారం రాత్రి 7 గంటలకు తమ స్వగృహంలో స్వర్గస్తులైనారని తెలుపుటకు చింతిస్తున్నాము.నరాల రాము చే, వీరి స్వర్గస్తులైన సమాచారం అందిన వెంటనే వీరి కుటుంబ సభ్యులు కృష్ణయ్య, సైదులు, కమలాకర్, మరియు బందు మిత్రులు పాపయ్య, రాములు, ఆంజనేయులు, శివ, వెంకటేష్, సైదులు, నవీన్, చెన్నకేశవులు, లక్ష్మణ్ ల సహకారంతో నేత్రదానం చేశారు.లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ "ఐ డొనేషన్ సెంటర్" కు చెందిన మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హరనాథ్ గారు, మేనేజర్ డాక్టర్ పుల్లారావు గారు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ చంద్రశేఖర్ చిరునోముల టెక్నీషియన్ జానీ దాత ఇంటి వద్దకు వెళ్లి రాత్రి 11 గంటలకు నేత్రదానాన్ని సేకరించారు. మరణానంతరం 6 నుండి 8 గంటలలోగా నేత్రదానం చేయించ వలెనని ఒకవేళ పార్థీవ దేహాన్ని ఫ్రీజర్ బాక్స్ లో ఉంచితే 12 నుంచి 15 గంటలలోగా నేత్రదానం చేయించ వచ్చునని, మరణానంతరం నేత్రదానం చేసినవారికి మోక్ష సిద్ధి లభిస్తుందని



"వాల్మీకి రామాయణం, అయోధ్య కాండ 12వ సర్గ, శ్లోకం నెంబర్ 43" లో అలానే, అన్ని మత గ్రంథాలలో కూడా వ్రాయబడి ఉందని కోఆర్డినేటర్ చంద్రశేఖర్ చిరునోముల తెలిపారు. నేత్రదానం పై మరింత సమాచారం కొరకు తమ నెంబర్ 9948143299 నందు సంప్రదించవలనని కోరారు. నేత్రదానం కొరకు మమ్మల్ని 24/7 సంప్రదించవచ్చని తెలిపారు.తమ ఐ డొనేషన్ సెంటర్ ఆధ్వర్యంలో ఆగస్టు 1 నుండి ఇప్పటివరకు 71 మంది పార్థివ దేహాల నుండి, వారి కుటుంబ సభ్యుల సహకారంతో, 142 కార్నియాలను సేకరించామని వీటి ద్వారా 142 మంది కార్నియా అంధులకు కంటిచూపును ప్రసాదించడం జరిగినదని ఐ డొనేషన్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హరనాథ్, చైర్మన్ కెవి ప్రసాద్ తెలిపారు. ఐ డొనేషన్ సెంటర్ సోషల్ మీడియా ఇంపాక్ట్ లీడర్, లయన్ శైలజ మాట్లాడుతూ ప్రస్తుతము ఉన్న సమాచారం ప్రకారం భారతదేశం లో 75 లక్షల నుండి 95 లక్షల మంది అంధులు ఉంటే, వీరిలో 13 లక్షల నుండి 15 లక్షల మంది కార్నియా అను కంటి పోర లేకపోవడం వల్ల అంధులు గా వున్నారని, అయితే ప్రస్తుతము మనం దేశ వ్యాప్తంగా సంవత్సరానికి 45987 కంటి పొరలను సేకరించి కంటి చూపు తెప్పించగలుతున్నామని, కానీ ప్రతీ సంవత్సరం కొత్తగా 28409 మంది కార్నియా అంధత్వం తో రిజిస్టర్ అవుతున్నారని అందుకే నేత్రదాన ఉద్యమం మరింత ప్రచారం చేయాలని తెలిపారు. మేనేజర్, డాక్టర్ ఎ సి హెచ్ పుల్లారావు మాట్లాడుతూ.. సేకరించిన నేత్రాలను (కార్నియా అను కంటి పొరలను) హైదరాబాదులోని ఐ బ్యాంక్ లకు పంపించి, 72 గంటలలోగా కెరిటోప్లాస్టి ఆపరేషన్ చేయించి కార్నియల్ అంధులకు కంటిచూపు తెప్పించడం జరుగుతుందని తెలిపారు.లయన్స్ క్లబ్ కార్యదర్శి నిమ్మల పిచ్చయ్య, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ దామెర యాదయ్య, డాక్టర్ ప్రవీణ్ , డాక్టర్ రమేష్, ఇతర సభ్యులు నేత్రదాతల కుటుంబ సభ్యులను అభినందించారు.





# ప్రతి ఒక్కరూ చెన్నకేశవ స్వామి అనుగ్రహం పొందాలి

### ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

### దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది

### -బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ ఫిబ్రవరి 11(వార్త వేదిక సూర్య):**
ప్రతి ఒక్కరూ చెన్నకేశవ స్వామి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.మంగళవారం కొండమల్లెపల్లి మండలం చెన్నారం గ్రామంలో చెన్నకేశవ స్వామి దేవాలయం మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి అని ఆయన అన్నారు.దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అయన తెలిపారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారిని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గం నాయకులు వాడత్య రమేష్ నాయక్ కొండ మల్లేపల్లి , మండల అధ్యక్షులు రమావత్ దస్రు నాయక్,యువజన విభాగం అధ్యక్షుడు రమావత్ తులిసిరాము,మాజీ సర్పంచ్ రమావత్ శ్రీను నాయక్, సత్యం, వడ్త్యా బాలు, లాలు నాయక్,వెంకటేష్,తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యా గ్రామర్ పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 11(వార్తా వేదిక సూర్య):**
నల్గొండ పట్టణంలో ఉన్న విద్యా గ్రామర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బొల్లం లింగయ్య యాదవ్ మరియు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో స్వాపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ పాత్రల వేషధారణలో పాల్గొని 15 కార్లతో నల్లగొండ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అమరవీరులకు క్లాక్ టవర్ వద్ద నివాళులు అర్పించారు. వారి యొక్క విధులను చక్కగా నిర్వహించి వారి యొక్క అనుభవాలను ప్రత్యక్షంగా తెలుసుకొని వారు విధులను నిర్వహించారు. వివిధ పాత్రలలో నిర్వహించిన వారిలో ముఖ్యమంత్రిగా మేఘన, డిప్యూటీ ముఖ్యమంత్రిగా తౌఫిక్, శాసనసభ స్పీకర్ గా బొల్లం సాయి తరుణ్ యాదవ్, ప్రతిపక్ష నేతగా సంతోష్ కుమార్, కలెక్టర్‌గా సాహితి, ప్రధానోపాధ్యా యురాలుగా శ్రీజ మరియు ఇతర



అధికారులు,మంత్రులు, ఎమ్మెల్యేలు,ఉపాధ్యాయులుగా వారి యొక్క పాత్రలు చక్కగా నిర్వహించి విజయవంతం చేశారు.

## కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజలు గతంలో చేసుకున్న

# దరఖాస్తులు బుట్ట దాఖలు అయినట్టేనా..?

### ప్రజల్లో కొత్త రేషన్ కార్డులపై గందరగోళం...

### పౌరసరఫరాల శాఖ స్పష్టంగా ప్రకటన చేయాలి.

### సిపిఎం పట్టణ కమిటీ డిమాండ్

**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 11(వార్తా వేదిక సూర్య):**
కొత్త రేషన్ కార్డుల ఆన్లైన్ దరఖాస్తులపై పౌరసరఫరాల శాఖ స్పష్టమైన ప్రకటన చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. మంగళవారం సుందరయ్య భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు కావలసిన సంక్షేమ పథకాల గురించి ప్రజా పాలన నిర్వహించి ప్రజలందరి ద్వారా దరఖాస్తులు స్వీకరించిందని అన్నారు. ఆ దరఖాస్తులు ఏం చేశారో తెలియదు. బీసీ





కుల గణన సమయంలో వివరాలడిగారు, వార్డు గ్రామసభల సందర్భంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మరలా ఇప్పుడు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోమంటున్నారు. గతంలో చేసుకున్న దరఖాస్తులు బుట్ట దాఖలు అయినట్టేనా అని ప్రశ్నించారు. ప్రజలు సంక్షేమ పథకాల కోసం మీసేవ చుట్టూ పనులు కోల్పోతూ తిరుగుతున్నారు తప్ప ఒకటి అమలు జరిగిన పరిస్థితి లేదని అన్నారు. ఆన్లైన్ ఓపెన్ కాలేదని, ఎన్నికల కోడ్ వలన ఆగిందని, మరలా తిరిగి ఓపెన్ అయిందని ప్రజలను గందరగోళ పరుస్తూ మీ సేవలో దగ్గరికి, జిరాక్స్ షాపుల వెంట ప్రజలు పరుగులు తీయడం తప్ప ఒరిగిందేమీ లేదని అన్నారు. ప్రభుత్వం గతంలో ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వివరాల ఆధారంగా అందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజా పాలన దరఖాస్తులు చేసుకొని వారు ఉంటే ఇప్పుడు వారి నుండి అధికారులు దరఖాస్తు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం ,పౌరసరఫరాల శాఖ తరఫున జిల్లా కలెక్టర్ స్పందించి స్పష్టమైన ప్రకటన విడుదల చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, దండెంపల్లి సరోజ, కోట్ల అశోక్ రెడ్డి, గాదే నరసింహ, భూతం అరుణ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# ఘనంగా దీన్ దయాల్ వర్ధంతి వేడుకలు

**చౌటుప్పల్,ఫిబ్రవరి11,(వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ పట్టణంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంగ్ మాజీ అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ హైందవ సిద్ధాంతకర్త "పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ"వర్ధంతి వేడుకలను మంగళవారం బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆ మహనీయుని చిత్రపటంకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆ మహనీయుని సేవలను గుర్తు చేస్తూ భారతీయ జన సంగ్ కు సిద్ధాంతాలు లేవన్న వారి నోర్లు మూయించడానికి ఏకాత్మత మానవత వాదం అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు కడారి కల్పన ఐలయ్య యాదవ్, రూరల్ అధ్యక్షులు కైరంకొండ అశోక్ నేత, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షంగౌడ్, యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకరయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, బత్తుల జంగయ్య గౌడ్, పోలోజు శ్రీధర్ బాబు, రిక్కల సుధాకర్ రెడ్డి, దాసోజు భిక్షమాచారి, ఉబ్బు బిక్షపతి, కట్ట కృష్ణ, ఉప్పు ఆంజనేయులు, దిండు భాస్కర్, వనం ధనంజయ, కడవేరు పాండు, పబ్బు వంశీ ,లగ్గోని పాండు, శ్రీధర్, ధనంజయ, సుదర్శన్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

**- ఎన్నికల ఇంచార్జీ దేప రాజు**

**చౌటుప్పల్,ఫిబ్రవరి11,(వార్త వేదిక సూర్య):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని చౌటుప్పల్ మండలంలోని అంకిరెడ్డిగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి దేప రాజు ముదిరాజ్ పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో భాగంగా స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ సమావేశం



ఏర్పాటు చేశారు.

ఈ సమావేశంలో చౌటుప్పల్ మున్సిపల్ నాయకులు దేప రాజు ముదిరాజ్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు తోర్పునూరి శ్రీకాంత్ గౌడ్ లు ఎన్నికల ఇన్చార్జిలుగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించి కాంగ్రెస్ పార్టీ రానున్న రోజుల్లో చేయబోయే మరిన్ని పథకాల గురించి వివరించి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించడం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామ మాజీ సర్పంచ్ ముద్దం సుమిత్ర సత్తయ్య గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు యాట శంకరయ్య , ఎరుకల సాయి గౌడ్, రాజీవ్ ట్రస్ట్ కార్యదర్శి నల్ల నర్సింహ, బొమ్మని యాదయ్య గౌడ్, సూర్వీ వెంకటేష్ గౌడ్, బొమ్మని సాయిరాం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నా గెలుపుతో బీసీల రాజ్యాధికారానికి బాట

**- టీచర్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్**

**చౌటుప్పల్,ఫిబ్రవరి11,(వార్త వేదిక సూర్య):**
వరంగల్ నల్లగొండ ఖమ్మం టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన గెలుపు ద్వారా బీసీల రాజ్యాధికారానికి బాట పడుతుందని స్వతంత్ర అభ్యర్థి సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. సబ్బండవర్గాల మద్దతుతో తాను నామినేషన్ వేశానని, ఉపాధ్యాయ మిత్రుల ఆశీర్వాదంతో చట్టసభలో అడుగుపెడతానని విశ్వాసం వ్యక్తం చేశారు. సోమవారం నాడు మర్రిగూడ బైపాస్ నుంచి కలెక్టరేట్ వరకు బైకులు, కార్లతో సుందర్ రాజ్ యాదవ్ ర్యాలీ




సాగింది. ఈ నామినేషన్ కార్యక్రమానికి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, బీసీ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ సుందర్ రాజుకు మద్దతుగా హాజరయ్యారు.

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ తెలంగాణలో బీసీ శకం ఆరంబమైందనీ, పిడికెడు మందిలేని అగ్రవర్ణాల ఆధిపత్యానికి త్వరలో తెరపడబోతున్నదని అన్నారు. 92 శాతం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఓటర్లు ఉన్న ఎన్నికల్లో 8 శాతం ఉన్న ఓసీలను ఇప్పటి వరకు గెలిపిస్తూ వచ్చామని, ఇకముందు అలా జరగదని అన్నారు. ఉపాధ్యాయ సంఘాల సమస్యలు పరిష్కారం కావాలన్నా, తెలంగాణలో సామాజిక న్యాయం జరగాలన్నా సుందర్ రాజ్ యాదవ్ గెలుపుతోనే అది మొదలవాలని చెప్పారు.

బీసీ సంఘం నాయకులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన కులగణన తప్పని నిరూపితం అవుతుందని, అందుకు సుందరన్న గెలుపే నాంది కావాలని చెప్పారు. సుందరన్న గెలవాలనే సామాజికంగా, రాజకీయంగా తెలంగాణలో అనేక మార్పులు వస్తాయని, ఇప్పటికే గ్రామీణ పట్టణ ప్రాంతాల ఉపాధ్యాయులు ఈసారి ఓటు బీసీ బిడ్డకే అంటున్నారని చెప్పారు.






# రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా కేంద్ర బడ్జెట్

- కేంద్ర బడ్జెట్ శ్రామిక, అణగారిన వర్గాలకు వ్యతిరేకం
- కేంద్ర బడ్జెట్‌ను సీపీఐ(ఎం) తీవ్రంగా వ్యతిరేకిస్తుంది
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, కేంద్రకమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

**చౌటుప్పల్,ఫిబ్రవరి11,(వార్త వేదిక సూర్య):**
కేంద్ర బడ్జెట్ రాష్ట్ర ప్రయోజనాలకు, శ్రామిక, అణగారిన వర్గాలకు వ్యతిరేకంగా ఉందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ విమర్శించారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆయన ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములుతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను సీపీఐ(ఎం) తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. బడ్జెట్‌ను పూర్తిగా సవరించి తగినటువంటి పద్ధతుల్లో నిధులు కేటాయింపులు చేసేటట్టుగా పార్లమెంట్‌లో డిమాండ్‌చేశారు. ఈ బడ్జెట్‌లో దేశంలో ఉండే 40శాతం సంపద ఒక్క శాతం ఉన్న ధనిక వర్గాలు, కార్పొరేట్ చేతుల్లో ఉందన్నారు. రాష్ట్రంలో ఎనిమిది మంది బీజేపీ పార్లమెంట్ సభ్యులు ఉండి రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్ నుండి నిధులు తీసుకురావడంలో విఫలం చెందారన్నారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగినా కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కుమార్‌లు ఎక్కడా ప్రస్తావించకపోవడం బాధాకరమన్నారు. బడ్జెట్ గురించి ప్రస్తావించని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్‌చేశారు. బీజేపీ ఎంపీలు కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్ర ప్రయోజనాలకు రాష్ట్రానికి నిధులు తేకపోతే రాజీనామా చేయాలని డిమాండ్‌చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు బీజేపీ ఎంపీలను వెంటపడి తరిమికొట్టే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక అమలు జరపడం లేదని విమర్శించారు. రైతు రుణమాఫీకి పదివేల కోట్లు ఇప్పటికీ కేటాయించలేదన్నారు. రైతు భరోసాకు సంబంధించి అరకొర నిధులు ఇస్తున్నారని తెలిపారు. కూలీలకు భరోసా ఇవ్వడం లేదన్నారు. దళితులకు 12 లక్షల దళిత బంధు ఊసే ఎత్తడం లేదన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనకు తగిన విధంగా ఏమీ లేవన్నారు. రానున్న రాష్ట్ర బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలుచేయాలని డిమాండ్‌చేశారు. పేదలకు ఉపయోగపడే విధంగా ఈ రాష్ట్ర బడ్జెట్ ఉండాలని డిమాండ్‌చేశారు. విద్య, వైద్యానికి తగిన విధంగా ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రిని డిమాండ్‌చేశారు. కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రజలు నిరసనలు ఎలా చేస్తున్నారో ఇదే పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా సీపీఐ(ఎం) పోరాటాలు నిర్వహిస్తుందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన కులగణనపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయన్నారు. కాంగ్రెస్ తీసుకువచ్చిన లెక్కలు ప్రకటించినప్పటికీ వాటిల్లో 22 లక్షల బీసీ జనాభా తగ్గించి చూపించారని, ఆధిపత్య కులాలకు సంబంధించి జనాభా గతం కంటే పెరిగినట్టుగా చూపించారని, దీని వల్ల రిజర్వేషన్ల సమస్య తగ్గుతుందన్నారు. ఇతరుల సౌకర్యాల విషయాలు తగ్గుతాయని ఆందోళనలు జరుగుతున్నాయని తెలిపారు. 42శాతం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలుకు చర్యలు తీసుకుంటామని చెబుతున్నారని పేర్కొన్నారు. 42శాతం రిజర్వేషన్లు అమలుచేయడానికి శాసనసభలో మొదటగా బిల్లు పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తుందన్నారు. చిలుకూరు దేవాలయంలో కొన్ని మతోన్మాద సంస్థలు రామరాజ్యం పేరు ద్వారా ఆ పూజారిపై దాడి చేసి అవమానించి దౌర్జన్యానికి పాల్పడిన ఘటన జరిగిందని తెలిపారు. రంగరాజన్ ఒక ఉన్నతమైన విద్యను అభ్యసించినటువంటి లౌకిక భావాలు కలిగిన పూజారి అన్నారు. రాజ్యాంగానికి అనుగుణంగా వ్యవహరించిన పూజారి అని తెలిపారు. దళితులు దేవాలయానికి ప్రవేశానికి ప్రయత్నం చేసిన వ్యక్తి అని చెప్పారు. అతని తండ్రి దళితున్ని భుజాలపైన ఎత్తుకొని దేవాలయాల ప్రవేశానికి తీసుకువెళ్లిన వ్యక్తి అన్నారు. కొంత మంది మతోన్మాద సంస్థలు దేవాలయాల సంపదను కొల్లగొట్టడానికి రామరాజ్యం పేరుతో అక్కడ దాడులు, దౌర్జన్యాలకు పాల్పడిన ఘటన జరిగిందని తెలిపారు. సీపీఐ(ఎం) బృందం అక్కడికి వెళ్లి, అతనిని పరామర్శించి మద్దతు తెలిపామన్నారు. రాముడు, రామరాజ్యం పేరు మీద జరిగిన ఇలాంటి దౌర్జన్యాలు, దాడులకు ప్రభుత్వం వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందని విమర్శించారు. కేంద్ర బడ్జెట్ పేదలకు పూర్తిగా వ్యతిరేక బడ్జెట్ అని విమర్శించారు. మోడి అధికారంలోకి వచ్చాక సంవత్సరానికి నిరుద్యోగులకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారన్నారు. ఈ బడ్జెట్‌లో నిరుద్యోగులకు ఉద్యోగాల ప్రస్తావనే చేయలేదన్నారు. అమెరికాలోని ట్రంప్ పాలనలో ఆ దేశంలోని భారతీయులకు అవమానాలు, అన్యాయాలు జరుగుతుంటే పార్లమెంట్‌లో ప్రధాని మోడి ఒక్క మాటా








సవరణ జరపాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తుందన్నారు. 50 లక్షల 65వేల కోట్ల రూపాయల బడ్జెట్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఇందులో 12 లక్షల కోట్ల రూపాయలు వడ్డీకే పోతుందన్నారు. కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడిదారులకు రాయితీలు ఇచ్చేందుకు దాదాపు ఆరు నుండి ఏడు లక్షల కోట్ల రూపాయలు వారికే ధారాదత్తం చేసే విధంగా ఈ బడ్జెట్ ఉందని విమర్శించారు. శ్రామిక ప్రజల కోసం నిర్ధిష్టమైన ప్రతిపాదన లేదన్నారు. దేశవ్యాప్తంగా 30 కోట్లకుపైగా ఉన్న గ్రామీణ ఉపాధి కూలీల కోసం కేవలం 85వేల కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. కూలీలకు వ్యతిరేకంగా ఈ బడ్జెట్ ఉందన్నారు. వ్యవసాయరంగానికి పదివేల కోట్లను తగ్గించారని ఆవేదన వ్యక్తంచేశారు. వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ చేతుల్లో పెట్టి రైతులను కూలీలుగా మార్చే కుట్రకు మోడి సర్కార్ పూనుకుందని విమర్శించారు. వ్యవసాయరంగాన్ని మోడి ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టివేస్తుందన్నారు. ఈ బడ్జెట్ పూర్తిగా రైతు వ్యతిరేక బడ్జెట్ అన్నారు. కార్మికులు, రైతులు, శ్రామికవర్గాలకు వ్యతిరేకంగా బడ్జెట్ ఉందన్నారు. దేశవ్యాప్తంగా 16శాతం ఉన్న దళితులు, అణగారిన వర్గాల వారికి కేవలం ఐదుశాతం నిధులు కేటాయించలేదన్నారు. ఏడుశాతం ఉన్న గిరిజనులకు కేవలం రెండు శాతం నిధులు కేటాయించడమేమిటని ప్రశ్నించారు. దేశంలో 50శాతానికి పైగా జనాభా ఉన్న బీసీలకు బడ్జెట్‌లో సరైన కేటాయింపులు లేవన్నారు. నల్ల చట్టాలకు అనుకూలంగా ఈ బడ్జెట్ ఉందన్నారు. దేశంలో 14 నుండి 15 శాతం ఉన్న మైనార్టీల జనాభా సంక్షేమానికి కేవలం మూడున్నర వేల కోట్లు మాత్రమే కేటాయింపు చేశారని తెలిపారు. రైతులకు ఇస్తున్న ఎరువుల సబ్సిడీని గతం కంటే 11 వేల కోట్లను తగ్గించిందన్నారు. రాష్ట్రంలో పదివేల చిన్నచిన్న పరిశ్రమలు మూతపడి ఉన్నాయన్నారు. వాటికి నిధులు కేటాయించి, కార్మికులకు పనులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని

మాట్లాడకపోవడం విచారకరమన్నారు. మతోన్మాద కార్యక్రమాలకు మోడి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారనే తప్ప ప్రజలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ విలేకర్ల సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎమ్‌డి.జహంగీర్, రాష్ట్రకమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా, బట్టుపల్లి అనురాధ, పైళ్ల ఆశయ్య ఉన్నారు.

## సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీకి ఘనస్వాగతం పలికిన సీపీఐ(ఎం) నాయకులు

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన జాన్ వెస్లీ మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రానికి వచ్చారు. ఆ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, మున్సిపల్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జాన్ వెస్లీకి ఘన స్వాగతం పలికారు. జాతీయ రహదారిపై సీపీఐ(ఎం) జెండాలు చేతబూని సీపీఐ(ఎం) జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కందాల రంగారెడ్డి స్మారక భవనంలో రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎమ్‌డి.జహంగీర్, రాష్ట్రకమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా, బట్టుపల్లి అనురాధ, పైళ్ల ఆశయ్య, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు గోపగోని లక్ష్మణ్‌గౌడ్, దండ హిమబిందుఅరుణ్‌కుమార్‌లను మున్సిపల్, మండలకమిటీల ఆధ్వర్యంలో పూలబొకేలు అందజేసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, బూర్గు కృష్ణారెడ్డి, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, గుంటోజు శ్రీనివాస్‌చారి, జిల్లా కమిటీ సభ్యులు గంగదేవి సైదులు, గోశిక కరుణాకర్, ఎమ్‌డి.పాషా, రాగీరు కృష్ణయ్య, బండారు నర్సింహా, అవ్వారు రామేశ్వరి, గడ్డం వెంకటేశ్, మద్దెల రాజయ్య, దోడ యాదిరెడ్డి, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మల్లేపల్లి లలిత, సిర్పంగి స్వామి పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల పరిశీలన

**1 నామినేషన్ తిరస్కరణ, 22 మంది అభ్యర్థులు బరిలో..**

**నల్గొండ బ్యూరో, ఫిబ్రవరి11,(వార్త వేదిక సూర్య):**
వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల పరిశీలన మంగళవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సాధారణ పరిశీలకులు, రాష్ట్ర పర్యావరణ,అటవీ,సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్ సమక్షంలో నిర్వహించడం జరిగింది. నల్గొండ జిల్లా కలెక్టర్,వరంగల్-ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో ఈ నెల 3 నుండి10 వరకు స్వీకరించిన నామినేషన్లను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. సోమవారం నామినేషన్ల దాఖలుకు



చివరి తేదీ కాగా,నామినేషన్ల సమయం ముగిసిన తర్వాత మొత్తం 23 మంది అభ్యర్థులు50 నామినేషన్ సెట్లను దాఖలు చేసిన విషయం తెలిసిందే. మంగళవారం నామినేషన్ల పరిశీలన




సందర్భంగా ఇండిపెండెంట్ అభ్యర్థి తుండు ఉపేందర్ నామినేషన్ పత్రాలపై సంతకం లేని కారణంగా రిటర్నింగ్ అధికారి ఆయన నామినేషన్ ను తిరస్కరించారు.దీంతో వరంగల్- ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో 22 మంది అభ్యర్థులు నిలిచారు. నల్గొండ అదనపు కలెక్టర్,వరంగల్ -ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తదితరులు ఉన్నారు.

# తప్పుడు, అబద్ధపు వార్తలు ప్రచురిస్తూ బెదిరింపులు, అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు

**- నల్లగొండ డి.ఎస్.పి.కె శివరాం రెడ్డి**

**చౌటుప్పల్,ఫిబ్రవరి11,(వార్త వేదిక సూర్య):**
తప్పుడు, అబద్ధపు వార్తలు ప్రచురిస్తూ బెదిరింపులకు గురిచేసి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న నాగుల ఆనంద్ కుమార్(ఆనంద్)ను మంగళవారం అరెస్టు కోర్టులో హాజరు పరిచిన నల్గొండ పోలీసులు. మిగతా ఇద్దరు నేరస్తులను,తుప్పరి రఘు,పెరబోయిన ఆంజనేయులు(అంజి)లను ఇదివరకే మిర్యాలగూడ పోలీసులు అరెస్టు చేసిన విషయం విదితమే. గతంలో నల్లగొండ జిల్లా కేంద్రంలో గల డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసు లో అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించిన కొంపల్లి మత్స్యగిరి, పారా మెడికల్ యూనియన్‌లో డిపార్ట్మెంట్ సమస్యల పరిష్కారాలకు చురుకుగా పని చేస్తున్నాడని, అతనిని తమ లక్ష్యంగా ఎంచుకొని, 27 జూలై 24 న ఆఫీసు సిబ్బంది పై,పరోక్షంగా మత్స్యగిరి పైనా అక్రమాలకు పాల్పడుతున్నట్లు తన డిజిటల్ పేపర్లో ముద్రించారని, బాధితుడు భయపడి,నేను ఎలాంటి తప్పుడు పని చేయలేదు,నన్ను వదిలిపెట్టండి అని వేడుకొన్నప్పటికి,వినకుండా పదేపదే ఫోన్లు చేస్తూ డబ్బులు ఇవ్వాలని వేధించడం తో,వారి వేధింపుల నుండి తప్పించుకోవడానికి బాధితుడు మత్స్యగిరి1 ఆగస్టు 24 న యాభై వేల రూపాయలు ఆన్లైన్ ద్వారా పంపించడం జరిగిందని అయినప్పటికీ,ఆ డబ్బులు సరిపోవనీ,మళ్ళీ ఫోన్లు చేసి బెదిరించగా, మరొ నలభై వేలు ఇవ్వడం జరిగిందని. ఈటీవలే సదరు వ్యక్తులపై, వారి ఆగడాలపై సోషల్ మీడియాలో చూచి ఈ నెల 2న బాధితులు నల్లగొండ వన్ టౌన్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.



పోలీసులు దర్యాప్తు చేపట్టి కేసు నమోదు చేసారు.ఈ కేసును నల్లగొండ డి.ఎస్.పి.కె శివరాం రెడ్డి, పరిశోధన చేసి,సాక్ష్యాధారాలు సేకరించారు. సదరు నేరస్థుడి విచారణలో,మరికొన్ని విషయాలు వెలుగులోకి వచ్చ యి.మిగతా ఇద్దరు నేరస్తులు మిర్యాలగూడ రూరల్ సి.ఐ వీరబాబు ను కూడా ఇదే విధంగా వేధించి,భయపెట్టి రెండు లక్షలు డిమాండ్ చేసిన, కేసుకు సంబంధించి,మిర్యాలగూడ టూ టౌన్ లో నమోదు అయిన కేసులో ఇటీవలే అరెస్టు చేసి రిమాండుకు పంపడం జరిగింది. ఈ ముఠా నల్లగొండ జిల్లాలో ఇంకా కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులను వేధించి,భయపెట్టి అక్రమంగా డబ్బులు వసూలు చేసినట్లు సమాచారం.



# 'సంక్రాంతికి వస్తున్నాం'ని సెలబ్రేట్ చేసుకోవడం చాలా ఆనందంగా వుంది: విక్టరీ వెంకటేష్

విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్ ఫుల్ బ్యానర్ శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పొంగల్ బ్లాక్ బస్టర్ 'సంక్రాంతికి వస్తున్నాం'. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని గ్రాండ్ గా నిర్మించారు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్ గా నటించారు. సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో చార్ట్ బస్టర్ మ్యూజిక్ ఇచ్చారు. జనవరి 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం అందరినీ అద్భుతంగా అలరించి, అత్యధిక వసూళ్ళు సాధించిన మొదటి తెలుగు రిజినల్ చిత్రంగా చరిత్ర సృష్టించి సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది.

ఈ నేపధ్యంలో చిత్ర యూనిట్ విక్టరీ వేడుకని నిర్వహించింది. దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు ఈ వేడుకకు అతిధిగా హాజరయ్యారు. డైరెక్టర్ హరీష్ శంకర్, వశిష్ట, వంశీపైడిపల్లి స్పెషల్ గెస్ట్ లు గా హాజరయ్యారు. ఈ వేడుకలో నిర్మాతలు చిత్ర యూనిట్ తో పాటు ఎగ్జిబిటర్స్ డిస్ట్రిబ్యూటర్స్ కి షీల్డ్స్ అందించారు. విక్టరీ వేడుకలో విక్టరీ వెంకటేష్ మాట్లాడుతూ.. ఇండస్ట్రీ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ 'సంక్రాంతికి వస్తున్నాం'ని సెలబ్రేట్ చేసుకోవడం ఆనందంగా వుంది. ఓ మంచి దేవుడా.. నేను అడగకుండానే కలియుగ పాండవులు సినిమా ఇచ్చావు. నేను అడగకుండానే చాలా హిట్లు ఇచ్చావు. చంటి లాంటి సినిమా ఇచ్చి పెద్ద బ్లాక్ బస్టర్ చేశావు(నవ్వుతూ) ప్రేమించుకుందాం రా, బొబ్బిలిరాజా, సీతమ్మవాకిట్లో, గణేష్, లక్ష్మీ,తులసి, రాజా ఇలా ఎన్నో ఇచ్చావు.

2000లో మళ్ళీ ఒక ఇండస్ట్రీ హిట్ కలిసుందాంరా ఇచ్చావ్. 2025లో ఏం ఆడకుండా సైలెంట్ గా ఇంత పెద్ద బ్లాక్ బస్టర్ ఇచ్చావు. ఇది కలా నిజమా తెలియడం లేదు. అభిమానులు ప్రేక్షకులు ఇండస్ట్రీలో వున్నవారంతా కోరుకోవడం వలనే ఇది సాధ్యపడిందని భావిస్తున్నాను. ఇంత పెద్ద బ్లాక్ బస్టర్ ఇచ్చిన అందరికీ థాంక్ యూ. ఈ సినిమా బిగినింగ్ నుంచి చాల ఎంజాయ్ చేశాను. మా గురువు గారు రాఘవేంద్రరావు మంచి ఫ్యామిలీ ఫిల్మ్ చేయ్ పెద్ద హిట్ అవుతుందని చెప్పేవారు. ఆయన నమ్మకం నిజమైయింది. నా ఫ్యాన్స్ ఫ్యామిలీ ఆడియన్స్ ఈ సినిమా చాలా గొప్పగా ఆదరించారు. మీ ప్రేమ అభిమానం ఎప్పుడూ కావాలి. పదేళ్ళుగా సినిమా చూడని ఆడియన్స్ కూడా థియేటర్స్ కి వెళ్లి ఈ సినిమా చూడటం చాలా ఆనందాన్ని ఇచ్చింది. అనిల్ అద్భుతమైన పనితీరు కనబరిచాడు, 2027లో మళ్ళీ సంక్రాంతికి వస్తాం. రికార్డులు కాదు.. మంచి ఎంటర్ టైన్మెంట్ ఫిలిమ్స్ తో ఆడియన్స్ ఎంజాయ్ చేసేలా చూడటం నాకు ఇష్టం. అందరికీ థాంక్ యూ' అన్నారు.

# 'లైలా' పర్‌ఫెక్ట్ ఎంటర్‌టైనర్ : డైరెక్టర్ రామ్ నారాయణ్

మాస్ కా దాస్ విశ్వక్సేన్ యూనిక్ రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'లైలా' ఎక్సయిటింగ్ ప్రమోషనల్ కంటెంట్‌తో స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రానికి రామ్ నారాయణ్ దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. ఆకాంక్ష శర్మ హీరోయిన్ గా నటిస్తోంది. పాటలు చార్ట్ బస్టర్ హిట్



అయ్యాయి. లైలా ఫిబ్రవరి 14న బిగ్ స్క్రీన్స్ లో విడుదల కానుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ రామ్ నారాయణ్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**లైలా ఐడియా ఎప్పుడు వచ్చింది ? ప్రాజెక్ట్ ఎలా స్టార్ట్ అయ్యింది ?**

బట్టల రామస్వామి బయోపిక్ సినిమా చేశాను. అది 2021లో రిలీజై మంచి హిట్ అయ్యింది. ఈ సినిమా తర్వాత ఓ యూనిక్ కథ చేయాలనుకున్నాను. హీరో లేడి గెటప్ వేయడం యూనిక్ కాన్సెప్ట్. ఈ మధ్య అలాంటి కథలు రాలేదు. క్యారెక్టరైజేషన్ కుదిరితే అద్భుతంగా వస్తుంది. బ్యూటీపార్లర్ లో పని చేసే మేల్ క్యారెక్టర్ ని పెడితే లాజికల్ గా జస్టిఫికేషన్ వస్తుందనే ఆలోచన కథ రాయడం మొదలుపెట్టాను. ఓల్డ్ సిటీ బ్యాక్ డ్రాప్ నాకు చాలా ఇష్టం. ఆ బ్యాక్ డ్రాప్ లో సినిమా బాగా కుదిరింది. ఇది పెర్ఫెక్ట్ ఎంటర్ టైనర్.
హీరోని వెదకడం చాలా ఛాలెంజ్ గా అనిపించింది. ఈ క్యారెక్టర్ చేయడానికి చాలా గట్స్ కావాలి. లాస్ట్ హోప్ గా విశ్వక్ గారు ఓకే చేశారు. విశ్వక్ ఒప్పుకోవడం సాహు గారి గ్రేట్ నెస్. విశ్వక్ కి మాస్ ఇమేజ్ వుంది. కథ చెప్పినపుడు తను ఎలా తీసుకుంటారో అనే భయం వుండేది. విశ్వక్ కి ఇలాంటి లేడీ గెటప్ చేయాలని కోరిక వుండేది. ఇంతకుముందు రెండు కథలు విన్నారట. ఈ కథ ఆయనకి బాగా కనెక్ట్ అయ్యింది. విశ్వక్ రావడంతో ప్రాజెక్ట్ నెక్స్ట్ లెవల్ కి వెళ్ళింది.

**ట్రైలర్ చూస్తే బోల్డ్ నెస్ ఎక్కువైయిందని అనిపిస్తోంది?**

ఇందులో వల్గారిటీ వుండదు. నాటీనెస్ వుంటుంది. ఈ కథకు ఆ నాటీనెస్ కావాలి. విజువల్ గా సినిమా చాలా క్లీన్ గా వుంటుంది. క్లాస్ మాస్ ఫ్యామిలీ ఆడియన్స్ అందరూ ఎంజాయ్ చేసేలా వుంటుంది.

**విశ్వక్‌కి లేడి గెటప్ కోసం ఎలాంటి వర్క్ చేశారు ?**

లేడి గెటప్ అంటే మాకూ భయమే. అయితే రెమో సినిమాకి ప్రోస్తటిక్ చేసిన నిక్కీని సంప్రదించాం. విశ్వక్ లేడి గెటప్ లో అదిరిపోతారని నిక్కీ చెప్పడంతో మాకు ఇంకా నమ్మకం వచ్చింది. మేము ముందు ఎఐ లో క్రియేట్ చేసి చూసుకున్నాం. తర్వాత లుక్ టెస్ట్ చేశాం. ఫస్ట్ లుక్ రిలీజ్ చేసినప్పుడు అవి విశ్వక్ కళ్ళు కాదని చాలమంది అనుకున్నారు. నిజానికి అవి ఆయన కళ్ళే. నా దగ్గర ఒరిజినల్ ఫొటోస్ కూడా వున్నాయి.

**ఇందులో మదర్ ఎమోషన్ వుందని విన్నాం ?**

అవును.సోనూ మోడల్ కి ఆ పార్లర్ అంటే ఎందుకు అంత ఇష్టం అనేది చాలా ఎమోషనల్ గా వుంటుంది. కామెడీ యాక్షన్ రోమాన్స్ ఎమోషన్ అన్నీ వుంటాయి. విశ్వక్ సినిమా నుంచి ఏం ఆశిస్తామో అందుకు పదిరెట్లు ఎక్కువగా వుంటుంది.

**ఇందులో విశ్వక్ రెండు పాటలు రాశారు కదా ?**

అవును. ఆయన లిరిక్స్ కూడా రాస్తారా అని నాకు తెలీదు. ట్యూన్ పంపిన తర్వాత తను ఓ పాట వినిపించారు. ఎవరు రాశారని అడిగాను. నేనే అని చెప్పారు. తను అప్పటికప్పుడే రాసేస్తాడు. లియోన్ జోన్స్ మంచి మ్యూజిక్ ఇచ్చాడు. తనకి విశ్వక్ కి మంచి సింక్ వుంది. అది ఈ సినిమాకి ప్లస్ అయ్యింది. రిచర్డ్ ప్రసాద్ బ్యూటీఫుల్ విజువల్స్ ఇచ్చారు. ఆయన చాలా విజనరీ కెమరామ్యాన్.

**విశ్వక్‌లో డైరెక్టర్ కూడా వున్నాడు కదా.. అది మీకు హెల్ప్ అయ్యిందా?**

-ఖచ్చితంగా ప్లస్ అవుతుంది. ఒక నటుడికి అన్నీ తెలిసుంటే చాలా హెల్ప్ అవుతుంది. డైరెక్టర్ చాలా ఫ్రీ అయిపోతాడు. తన విజన్ నాకు చాలా ఇష్టం. చాలా మంచి పాజిటివ్ గా ఈ జర్నీ జరిగింది.

**కామాక్షి క్యారెక్టర్ గురించి ?**

మేము ఇంకా ఆ క్యారెక్టర్ రివిల్ చేయలేదు. చాలా స్పెషల్ క్యారెక్టర్. సినిమా చూసి 'వావ్' అంటారు. అద్భుతంగా నటించారు. చాలా సపోర్ట్ చేశారు.

**లైలా టైటిల్ గురించి ?**

ఇందులో సోను మోడల్ లైలా..ఈ రెండు క్యారెక్టర్స్‌పై కథ నడుస్తుంది. లైలా ఈ సినిమాకి యూఎస్పీ. లైలా వచ్చిన తర్వాత స్క్రీన్ పై మ్యాజిక్ వుంటుంది. అందుకే సినిమాకి లైలా యాప్ట్ టైటిల్. లైలా గెటప్ లో విశ్వక్ చూసి వారి ఫ్యామిలీ చాలా సర్ ప్రైజ్ అయ్యారు. ఈ క్యారెక్టర్ కోసం చాలా కష్టపడ్డారు. ఆయన కష్టానికి తగిన ఫలితం వస్తుంది. ఇందులో కామాక్షి, ఆకాంక్ష, అభిమన్యు సింగ్ క్యారెక్టర్స్ కూడా చాలా కీలకంగా ఉంటాయి. ఇందులో అభిమన్యు సింగ్ కామెడీని చాలా ఎంజాయ్ చేస్తారు. ఆకాంక్ష ది జిమ్ ట్రైనర్ క్యారెక్టర్. తను మంచి డ్యాన్సర్. వారి కెమిస్ట్రీ చాలా బ్యూటీఫుల్ గా వుంటుంది.

# మల్లయోధుడుతో రామ్‌చరణ్

రామ్‌చరణ్ నటించిన తాజా చిత్రం 'గేమ్ ఛేంజర్'. ఆశించిన స్థాయిలో ఆ చిత్రం విజయం సాధించలేదు. ప్రస్తుతం ఆయన బుచ్చిబాబు సానా దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. జాన్వీ కపూర్ నాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. ఏఆర్. రెహమాన్ స్వరాలు అందిస్తున్న ఈ చిత్రం ఇటీవల హైదరాబాద్‌లో మరో షెడ్యూల్‌ను పూర్తి చేసుకుంది.

ఇప్పటి వరకు దాదాపుగా 25 రోజులు చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమాను వీలున్నంత త్వరగా పూర్తిచేసి దసరాకు లేదా వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేయాలని నిర్మాతలు యోచిస్తున్నారు. ఇందుకోసం దర్శకుడు పక్కా ప్రణాళికను సిద్ధం చేశారు. పీరియాడిక్ యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో రూరల్ రూటెడ్ కథగా రూపొందుతున్న ఈ చిత్రంలో రామ్‌చరణ్ మల్లయోధుడుగా కనిపిస్తారని తెలిసింది. మనందరికి తెలిసిన తెలుగు గర్వం, గొప్ప మల్లయోధుడు కోడి రామ్మూర్తి నాయుడుకు ఈ సినిమా కథకు సంబంధం ఉందని సమాచారం.

ఈ చిత్రంలో రామ్‌చరణ్ కూడా కోడి రామ్మూర్తి నాయుడు ప్రేరణతో, ఆయన పుట్టిన ఊరు శ్రీకాకుళంలోని వీరఘట్టంలోనే పుట్టి ఆయన



అడుగుజాడల్లోనే మల్లయోధుడుగా శిక్షణ పొంది, కుస్తీల పోటీలో భారతదేశం తరపున పాల్గొంటాడని తెలిసింది. ఈ చిత్రంలోని యాక్షన్ సన్నివేశాలను ప్రపంచ ప్రఖ్యాత ఫైట్‌మాస్టర్‌తో రూపొందిస్తున్నారట. 'పెద్ది' అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతోన్న ఈ చిత్రానికి దాదాపుగా ఇదే టైటిల్‌ను ఖరారు చేస్తారని అంటున్నారు.




# కన్నప్ప' నుంచి 'శివా శివా శంకరా' పాట

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప' చిత్రాన్ని అవా ఎంటర్‌టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద డా. మంచు మోహన్ బాబు భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. ఈ మూవీకి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఏప్రిల్ 25న ఈ మూవీని ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే కన్నప్ప టీం ప్రమోషన్స్‌ను మరింతగా పెంచేసింది. మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా కన్నప్ప నుంచి ఫస్ట్ సింగిల్‌ను రిలీజ్ చేశారు. బెంగళూరులోని ఆర్ట్ ఆఫ్ లివింగ్‌లో శ్రీ శ్రీ రవి శంకర్ గురూజీ చేతుల మీద ఈ పాటను విడుదల చేశారు. బెంగుళూరులోని శ్రీ శ్రీ రవిశంకర్ గారి ఆశ్రమంలో డా.మోహన్ బాబు, విష్ణు మంచు, దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్, కన్నడ డిస్ట్రిబ్యూటర్ రాక్‌లైన్ వెంకటేష్, నటి సుమలత, భారతి విష్ణువర్ధన్, సంగీత దర్శకుడు స్టీఫెన్ దేవస్సీ, నటుడు అర్పిత్ రాంకా, రామజోగయ్య శాస్త్రితో సహా కన్నప్ప బృందంతో ఈ పాటను రిలీజ్ చేశారు. 'ఈ చిత్రం భక్తిశ్రద్ధలతో కూడినది, మా మొదటి పాటను శ్రీ శ్రీ రవిశంకర్ గురూజీ ఆవిష్కరించడం నిజంగా మా అదృష్టం' అని కన్నప్ప టీం తెలిపింది. కన్నప్ప నిర్మాత డా. మోహన్ బాబు మాట్లాడుతూ..'శ్రీశ్రీ రవిశంకర్ గురూజీ ఈ పవిత్ర గీతాన్ని ఆవిష్కరించడం గౌరవంగా భావిస్తున్నాను. కన్నప్ప అనేది శివునితో మమేకం చేయబడిన చిత్రం. ఇదే మా ప్రయాణానికి అపారమైన ఆధ్యాత్మిక విలువను జోడిస్తుంది' అని అన్నారు.'శివా శివా శంకరా' అంటూ సాగే ఈ పాటను విజయ్ ప్రకాష్ ఆలపించారు.

# సింగిల్ కాదు మింగిల్ అవ్వాలనుకుంటున్నా

పదేళ్ల క్రితం రన్ రాజా రన్ సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ సీరత్ కపూర్. బాలీవుడ్‌కి చెందిన ఈ అమ్మడు టాలీవుడ్‌లో మొదట్లో వరుసగా సినిమాల్లో నటించింది. కపూర్ బ్యూటీ అనే ట్యాగ్‌తో టాలీవుడ్‌లో మంచి ఆఫర్లు దక్కించుకుంది. కానీ ఆమె నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద పెద్దగా విజయాన్ని సొంతం చేసుకోలేక పోవడంతో ఆఫర్లు తగ్గుతూ వచ్చాయి. సోషల్ మీడియాలో అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా రెగ్యులర్‌గా వార్తల్లో నిలిచే సీరత్ కపూర్ అడపా దడపా సినిమాల్లో ఆఫర్లు దక్కించుకుంటూనే ఉంది. తాజాగా ఈ అమ్మడు హైదరాబాద్‌లో సందడి చేసింది. కరోనా సమయంలో నేరుగా ఓటీటీలో వచ్చిన 'కృష్ణ అండ్ హిజ్ లీల' సినిమాను థియేట్రికల్ రిలీజ్‌కి ప్లాన్ చేశారు. త్వరలో 'ఇట్స్ కాంప్లికేటెడ్' అనే టైటిల్‌తో థియేటర్‌ల ద్వారా రాబోతున్న సినిమా ప్రమోషన్ కోసం సీరత్ కపూర్ మీడియా ముందుకు వచ్చింది. సిద్దు జొన్నలగడ్డకు జోడీగా సీరత్ కపూర్ ఆ సినిమాలో నటించిన విషయం తెల్సిందే. సినిమాను థియేటర్‌లో చూడటం కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నామని సీరత్ కపూర్ చెప్పుకొచ్చింది. అదే సమయంలో మీడియా వారు.. ఈ వాలెంటైన్స్ డే ప్లాన్ ఏంటి అని ప్రశ్నించిన సమయంలో సరదా సమాధానం చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచింది. వాలంటైన్స్ డే ప్లాన్స్ ఏం లేవని, ప్రస్తుతం తాను సింగిల్‌గా ఉన్నాను. మింగిల్ కావడానికి ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పుకొచ్చింది. వాలంటైన్స్ డే రోజు ఎవరైనా రోజా ఫ్లవర్ ఇస్తే తీసుకోవడానికి రెడీ అన్నట్లు చెప్పుకొచ్చింది. సింగిల్‌గా ఉన్న సీరత్ కపూర్ వచ్చే వాలంటైన్స్ డే వరకు అయినా మింగిల్ కావాలని కోరుకుంటున్నాం అంటూ సోషల్ మీడియా ద్వారా చాలా మంది ఆమె అభిమానులతో పాటు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

హీరోయిన్స్ లో ఎక్కువ శాతం మంది సింగిల్‌గా ఉండరు. రహస్య ప్రేమాయణం సాగిస్తూ ఉంటారు. కానీ సీరత్ కపూర్ మాత్రం సింగిల్ అని క్లీయర్‌గా చెప్పేసింది. తర్వాత సైఫ్ మొదటి స్పందన సినిమా ఇండస్ట్రీలో మొదట అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌గా కెరీర్‌ను ప్రారంభించింది.

నటిగా, మోడల్‌గా, డాన్సర్‌గా ఎన్నో రకాలుగా ఇండస్ట్రీలో కొనసాగుతున్న సీరత్ కపూర్ బాంద్రాలోని నేషనల్ కాలేజీలో ప్రీ యూనివర్శిటీ కోర్సును పూర్తి చేసింది. మాస్ కమ్యూనికేషన్స్‌లో బ్యాచిలర్ డిగ్రీ చేయాలని అనుకుంది. కానీ నటనలో బిజీ కావడంతో డిగ్రీని మధ్యలోనే వదిలేసింది. ఎప్పటికైనా తన డిగ్రీని పూర్తి చేయాలని కోరుకుంటున్నాను అంటూ గతంలో ఒక ఇంటర్వ్యూలో సీరత్ కపూర్ చెప్పుకొచ్చింది.



Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**